# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 25 | ఆదివారం 26-01-2025 | పేజీలు : 12 | వెల-6


## యునాని వైద్యశాల ఉన్నా... లేనట్లే?

**ఇన్చార్జి డాక్టర్ వైద్యశాలకు వచ్చిన దాఖలు లేవు....**

**తీవ్ర ఇబ్బందులు పడుతున్న రోగులు...**



**శిరివెళ్ల పల్లె వెలుగు**

మండల కేంద్రంలోని యునాని వైద్యశాల ఉన్న లేనట్లు అన్న చందంగా మారింది. ఇక్కడ పని చేసే డాక్టర్ వేరే చోటికి బదిలీ కావడంతో ఇక్కడ చాలా కాలం నుండి ఇన్చార్జి పాలన కొనసాగుతుంది. దీంతో రోగులు చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యునాని వైద్యశాలను ఏర్పాటు చేశారు. డాక్టర్, కాంపౌండర్, అటెండర్ ను కూడా ఈ వైద్యశాలకు ఏర్పాటు చేశారు. అయితే రెగ్యులర్ డాక్టర్ లేకపోవడంతో వేరే వైద్యశాల డాక్టర్ ఇక్కడ పనిచేస్తున్నారు. ఇన్చార్జిగా ఉన్న డాక్టర్ శిరివెళ్ల యునాన్ని వైద్యశాలకు వచ్చిన దాకలే లేవు.. అటెండర్ ఒకరే అందుబాటులో ఉండడంతో డాక్టర్ లేరని అటెండరే అన్ని రోగులకు మందులు ఇస్తున్నారు.

2లో

## మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటన విజయవంతం

2లో



**విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 25 పల్లె వెలుగు** యువతకు ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా ఐదు రోజుల పాటు దావోస్ వేదికగా జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సు లో బ్రాండ్ ఏపీని ప్రమోట్ చేసి రాష్ట్రానికి తిరిగి వచ్చిన ఐటీ , విద్యాశాఖ మంత్రి లోకేష్ కు గన్నవరం విమానాశ్రయంలో ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని) తో పాటు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడు ఘనస్వాగతం పలికారు.




# రాష్ట్రానికి గూగుల్ వస్తే గేమ్ ఛేంజర్ అవుతుంది..



## పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం: సీఎం చంద్రబాబు

**అమరావతి ఛీఫ్ బ్యూరో పల్లె వెలుగు**

ఏపీకి భారీ పెట్టుబడులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన కొనసాగింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా నాలుగు రోజుల పాటు ఆయన ప్రఖ్యాత కంపెనీల ఈసీఓలు, చైర్మన్లతో వరుస భేటీలు నిర్వహించారు. ఈరోజు దావోస్ పర్యటన వివరాలను సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో మీడియాకు వివరించారు. దావోస్ పర్యటన విజయవంతమైందన్న సీఎం..
విధ్వంసమైన ఏపీని గాడిలో పెడుతున్నామన్నారు.
కేవలం 7 నెలల్లోనే ఏపీ బ్రాండ్ ను పునరుద్ధరించామని పేర్కొన్నారు. త్వరలోనే ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రాబోతున్నాయని తెలిపారు. భవిష్యత్ లో ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా తయారుచేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

2లో


**రానున్న రోజుల్లో ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడతాయన్న చంద్రబాబు**

**గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ముందుకెళుతున్నామన్న సీఎం**

**అగ్రిటెక్, మెడ్‌టెక్ రంగాలపై బిల్ గేట్స్‌తో చర్చించినట్లు వెల్లడి**

**పెట్టుబడులకు నెట్‌వర్క్ చేయడానికి దావోస్ పర్యటన ఉపయోగపడిందని వ్యాఖ్య**

**దావోస్ పర్యటన వివరాలు వెల్లడించిన చంద్రబాబు**



## బాలకృష్ణకు పద్మభూషణ్ రావడం పట్ల చంద్రబాబు, లోకేశ్ స్పందన



2లో



## ఉలిందకొండ ఊరిని పట్టించుకొని నాథుడు లేడా

**కర్నూలు పల్లె వెలుగు**

పాణ్యం నియోజకవర్గంలో లోని ఉలిందకొండ గ్రామంలో నిత్యం ఓవర్ లోడ్ తో కంకర్ టిప్పర్లను తోలుకుంటూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న రని ప్రజలు వాపోతున్నారు.సంబంధిత అధికారులు దానిని పట్టించుకోకుండా మామూలుగా కక ృతిపడి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ప్రజల సమస్యలను చెబుతున్న పట్టించుకోని అధికారులు ఉన్నారని ఉలిందకొండ ప్రజలు కన్నీరు మొరపెట్టుకున్న అధికారులు స్పందించలేదని సమ్మె త అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలు వేడుకున్నారు.

**నిత్యం ప్రమాదాలు కు బాధ్యులెవరు**

**నిద్ర వస్తులో సంబంధిత అధికారులు**

**ఓవర్ లోడ్ తో భారీ వాహనాలు**

## విజయసాయిరెడ్డిపై నిప్పులు చెరిగిన షర్మిల



2లో

## ఢిల్లీ ఎన్నికలు.. మూడో మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా



2లో

**మా హామీలు ఫేక్ కాదు**



## లే ఔట్ !

**గతంలో నెల రోజులు సర్వే**

**భాస్కర్‌నగర్‌లో 278 ప్లాట్లు**

**గత సర్వేలో 103 పరిశీలన**

**155 ప్లాట్లు అన్యాక్రాంతం?**

**స్వాధీనానికి కలెక్టర్ మొగ్గు**

**త్వరలో మళ్లీ సర్వేకు ఆదేశం**

**భూ కుంభకోణంపై దృష్టి**

**తవ్వేకొద్దీ అక్రమాలు**

**(రాజమహేంద్రవరం- పల్లె వెలుగు**

లెక్కతేలుస్తాం..అక్రమాల పనిపడతాం అం టూ అధికారులు రంగంలోకి దిగారు.. సుమా రు నెలరోజుల పాటు సర్వే చేసి ఏమీ తేల్చ లేకపోయారు..ఇదీ కోట్లాది రూపాయల విలు వైన స్థలాలున్న రాజమండ్రి పబ్లిక్ సర్వీస్ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ స్థలాలు (భాస్కర్ నగర్ లేవుట్)లో పరిస్థితి..ఈ లేఅవుట్‌లో మొ త్తం 278 పాట్లు ఉన్నాయి.అధికారులు నెల రో జులు పాటుపడి 103 ప్లాట్లను వెరిఫై చేశారు. సుమారు 155 ప్లాట్లు అన్యాక్రాంతమైనట్టు ప్రాథమిక అంచనా వేసిన సంగతి తెలిసిందే. చట్టప్రకారం అర్హులకు న్యాయం చేయడానికి, రికార్డులు లేనివాటిని స్వాధీనం చేసుకోవడా నికి నిర?యం తీసుకున్నట్టు

-మిగతా2లో

# రాష్ట్రానికి గూగుల్ వస్తే 'గేమ్ ఛేంజర్' అవుతుంది..

**నాడు ఐటీ.. నేడు ఏఐ**

తాను 4వ సారి సీఎం అయ్యాక ఏపీ బ్రాండ్ ను ప్రపంచమంతా ప్రమోట్ చేస్తున్నానని తెలిపారు. పరిశ్రమలు స్థాపనకు, పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, అనుకూలతలను వివరిస్తున్నానని చెప్పారు. దావోస్ పర్యటనలో 27 సమావేశాల్లో పాల్గొన్నానని చెప్పారు. 4 రౌండ్ టేబుల్ కానారేన్సులు, 3 కాంగ్రెస్ సెషన్స్ కి హాజరయ్యారైటనట్లు తెలిపారు. మంత్రులు లోకేష్, భరత్... 33 మీటింగ్స్ లో పాల్గొన్నారని చంద్రబాబు చెప్పారు.

అలాగే లోకేశ్ 5 రౌండ్ టేబుల్స్, 4 కాంగ్రెస్ సెషన్స్ కి హాజరయ్యారని తెలిపారు. కాంగ్రెస్ సెషన్ లో ఎనర్జీ, ఏఐ గురించి చర్చించామన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ ముఖ్యమంత్రులతో కలిసి అడ్రస్ చేశామని తెలిపారు. రౌండ్ టేబుల్ కానారేన్స్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. ఏపీని పెట్రో కెమికల్ హబ్ గా తయారుచేసే అంశంపై చర్చించామన్నారు. ఏపీకి విశాలమైన సముద్రతీరం ఉంది. దాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ద ృష్టి పెట్టామని సీఎం తెలిపారు.

**పెట్టుబడులకు స్వర్గధామం ఏపీ**

రాబోయే రోజుల్లో ఏపీకి భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. ఈ సారి దావోస్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, నేచర్ ఫామింగ్, ఏఐ, డీప్ టెక్ గురించే అందరూ మాట్లాడారు. ప్రపంచంలోని ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు ఒక చోట కలిసే కేంద్రం దావోస్. సివిల్ ఏవియేషన్ జ్యూరిక్, పెట్రోలియమ్ గ్యాస్ మలేషియన్ కంపెనీ, డీపీ వరల్డ్, ఏపీ మోలార్, మెరెస్క్, డెమెన్ హెూల్డింగ్ బీవీ, గ్లోబల్ హెడ్, వాల్ మార్ట్ , పెప్సికో వంటి కంపెనీల ప్రతినిధులను కలిశాను. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. అమరావతిలో పాటు రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి ఉన్న అవకాశాలను వివరించాము. రూ. 96 వేల కోట్ల పెట్టుబడితో రామాయపట్నంలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ను బీపీసీఎల్ ఏర్పాటు చేయబోతోంది. అనకాపల్లి దగ్గర రూ. 1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పటు కాబోతోంది. అలాగే రూ. 1.87 లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతోంది. కాకినాడ కేంద్రం గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయబోతోన్నాము. గ్రీన్ ఎనర్జీలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నాము. సీఐఐ, ఐఎండీ సహకారంతో అమరావతిలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నాము. సింగపూర్ లో బిజినెస్ స్కూల్ లో ఐఎండీ బెస్ట్ యూనివర్సిటీ . ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విద్యాసంస్థలను వారే మన అమరావతికి తీసుకొస్తారు. న్యాచురల్ ఫామింగ్ లో ఏపీ దేశానికే నమూనాగా తయారుచేయాలని ప్రణాళిక సిద్ధం చేశామని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ నాయకత్వంలో బలమైన శక్తిగా భారత్ భవిష్యత్ లో మనదేశానికి ప్రపంచ వ్యాప్తంగా స్వర?యుగం రాబోతోంది. యువత మనకు అదనపు బలం. జీడీపీ వ ృద్ధిరేటులోనూ మన దేశం సుధీర కాలం అగ్రస్థానంలో నిలవబోతోంది. ఆనాడు హైటెక్ సిటీని 14 నెలల్లో కట్టాము. నేటికీ ఐటీ అంటే హైటెక్ సిటీనే. సైబరాబాద్ నగరాన్నే నిర్మించాం. ఆనాడు మేము మీడియా సిటీ మొదలుపెడితే మీరు హైటెక్ సిటీ నిర్మించారని దుబాయ్ లో కొందరు పారిశ్రామిక వేత్తలు గుర్తుచేశారు. 1995 ఐటీ... 2025లో ఏఐ అని నేను దావోస్ లో చెప్పాను. ఆనాడు నేను ప్రపంచమంతా తిరిగి ఐటీ గురించి చెప్పి హైదరాబాద్ కు కంపెనీలు తీసుకొచ్చాను. హైస్కూళ్లు లేని రంగారెడ్డి జిల్లాలో 200 ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చాను. దీని వల్ల చదువుకున్న యువత వచ్చారు. అవకాశాలు వచ్చాయి. ఐటీలో శిక్షణ ఇస్తూనే ఇంగ్లీషులోనూ శిక్షణ ఇప్పించాము. ఉద్యోగం అడగటం కాదు... ఉద్యోగం ఇచ్చే స్థాయికి రావాలని నేను ఆనాడు మన వాళ్లకు చెప్పాను. నేను జ్యూరిచ్ కి వెళ్లినప్పుడు 12 దేశాల నుంచి 600 మంది తెలుగువారు వచ్చారు. వారిలో 30 శాతం పారిశ్రామికవేత్తలే. అమెరికాలో ఎక్కువ తలసరి ఆదాయం మన తెలుగువారికే వస్తోంది. అమెరికన్ల తలసరి ఆదాయం 60 వేల డాలర్లు కాగా మన వారిది లక్షా 20 వేల డాలర్లు. మన తెలుగు అమెరికాలో 12వ భాష. 100 దేశాల్లో తెలుగువారు ఉన్నారు. రాబోయే ఐదేళ్లలో అన్ని దేశాల్లో మనవారే ఉంటారు. 2047నాటికి వెల్త్ లో మన దేశం అగ్రభాగంలో నిలవనుంది. అందులో 30 శాతం మన తెలుగువారే ఉంటారు. సాధారణమైన వ్యక్తులను అసాధారణమైన వ్యక్తులుగా తయారుచేసేందుకు నేను ప్రయత్నిస్తున్నాను. ప్రపంచానికి సేవలందించే హబ్ గా ఇండియా తయారుకాబోతోంది. విజయవాడలో కూర్చునే గ్లోబల్ స్థాయిలో పనిచేసే రోజులు రాబోతున్నాయి. నేను విదేశాల్లో ఉన్న మన తెలుగువారికి ఒకటే చెప్పాను. అక్కడే ఉండి పనిచేస్తూ స్వదేశానికీ సేవలు చేయాలని చెప్పాను. గ్రామాల్లో విప్లవం మొదలైంది. విదేశాల్లో ఉంటున్న పిల్లలు సొంతూరు వస్తే ఉండటానికి మంచి ఇళ్లు కడుతున్నారు.

**విధ్వంసం నుంచి వికాశం వరకూ**

ఐదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి 7 నెలల్లో ఊహించని ప్రగతి సాధించాము. మన రాష్ట్రాన్ని పెట్రో హబ్ గా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాము. మ్యానిఫ్యాక్చరింగ్ లో గ్రీన్ ఎనర్జీ వినియోగం పెంచాల్సి ఉంది. ఏపీకి గూగుల్ వస్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. దావోస్ లో గూగుల్ హెడ్ తో మాట్లాడాము. అలాగే టీసీఎస్ రాకతో విశాఖలో ఐటీ విప్లవం వస్తుంది. 10 వేలమందికి ఉద్యోగ, ఉపాధి లభించనుంది. కేంద్ర సహకారంతో రాష్ట్రం ముందుకెళ్తోంది. అమరావతిలో పనులు వేగంగా జరుగుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.

రైల్వే జోన్ కు ప్రధాని శంకుస్థాపన చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 13,500 కోట్ల ప్యాకేజీని కేంద్రం ఇచ్చింది. 15శాతం వ ృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళ్తున్నాము. 2025-26లో జీఎస్ డీపీ 15 శాతం వ ృద్ధి చెందితే రాష్ట్ర సంపద రూ. 18.47 లక్షల కోట్లకు చేరుతుంది. సామాన్యుల ఆదాయం పెంచి, మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా ముందుకుపోతున్నాము. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పేదల అభివ ృద్ధికి పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాము. సంక్షేమం, అభివ ృద్ధి సమాంతరంగా పాలన అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

**వ్యవస్థలను నాశనం చేసి మాపై విమర్శలా?**

గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసి వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వాళ్లు తమను విమర్శిస్తున్నారని చంద్రబాబు అన్నారు. ఐదేళ్లలో రూ.1000 కోట్ల ప్రాజెక్టయినా తెచ్చారా అని ప్రశ్నించారు. పెట్టుబడుల కోసం దావోస్ వెళితే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక వ్యక్తి మీద కోపంతో ఒక వ్యవస్థను నాశనం చేయడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదని చంద్రబాబు తెలిపారు. సింగపూర్ ప్రభుత్వానికి నేటికీ విశ్వసనీయత ఉందన్నారు. అమరావతికి అడగగానే మాస్టర్ ప్లాన్ ఉచితంగా తయారుచేసిచ్చారని సీఎం గుర్తు చేశారు. కానీ వారి మీద కేసలు పెట్టి వేధించారని దుయ్యబట్టారు. అమరావతి బ్రాండ్ నాశనం చేశారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## లే..డౌట్!

సమాచారం. ఈ మేరకు ప్రభుత్వ లాయర్ అభిప్రాయం కోరు తూ కలెక్టర్ లేఖ కూడా రాశారు.

భాస్కర్‌నగర్ లేఅవుట్‌లో అక్రమాలపై 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై కలెక్టర్ ప్రశాంతి స్పందించి అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేశారు. అధికారులతో కమిటీ వేసి వివరాలు సేకరించి తర్వాత మొత్తం సర్వే చేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గత నెలలో జిల్లా కోఆపరేటివ్, రెవెన్యూ అధికారుల సమక్షంలో మూడు రోజుల పాటు సర్వే చేసి సుమారు 155 ప్లాట్ల వివరాలు తేల్చారు. ఈలోపు సర్వేయర్లకు వేరే పనులు ఉండడంతో సర్వే నిలిచిపోయింది. త్వరలో మరింత మంది సర్వేయర్లను ఏర్పాటు చేసి మొత్తం ప్లాట్ల వివరాలన్నీ సేకరిస్తామని అధికారులు చెబుతున్నారు. కానీ ఇదే వేడిలో పూర్తి చేసి అక్రమాల నిగ్గు తేల్చితే కోట్లాది రూపాయల కుంభకోణం బయటపడుతుంది. రాజకీయనేతలు, రౌడీషీటర్ల అండతోనే అక్ర మాలు పెచ్చుమీరిన సంగతి తెలిసిందే. తా త్సారం జరిగే కొద్దీ అక్రమార్కులు రకరకాల ఎత్తుగడలు వేసే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. సర్వే పూర్తయితే ఏళ్ల తరబడి ఉన్న సమస్యకు పరిష్కారం లభిస్తోంది.

**అయ్యో పాపం అధికారులు**

గతం లో అక్రమాలకు పాల్పడిన వారంతా బాగా సంపాదించుకుని పెత్తందార్లుగా మారి పోయారు.వారి ఊబిలో పడిన అధికారులు కోర్టు చుట్టూ తిరుగుతున్నారు.రెండు ప్లాట్ల విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా ఇష్టానుసారం వ్యవహరించిన స హకార శాఖపై కోర్టు ధిక్కార ఆదేశాలు రావ డంతో వారంతా దాని నుంచి బయట పడడా నికి తంటాలు పడుతున్నారు.కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికే ఇక్కడి పరిస్థితిపై కమిటీ వేసి ఒక నివేదిక కూడా రప్పించుకున్న తర్వాతే సర్వేకు ఆదేశించారు.ఈ మేరకు వాస్త వంగా అర్హులకు న్యాయం చేయడంతో పాటు రికార్డులులేనివి, అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లి న వాటిన ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.

## విజయసాయిరెడ్డిపై నిప్పులు చెరిగిన షర్మిల

### రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయి రాజీనామా

### తన కుటుంబంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడారంటూ షర్మిల ఫైర్

### నాయకుడిగా జగన్ ఓడిపోయారని విమర్శ

రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఇదే సమయంలో ఆయనపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తన కుటుంబం, తన పిల్లలపై విజయసాయిరెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని మండిపడ్డారు.

"జగన్ ఏ పని ఆదేశిస్తే...ఆ పని చేయడం..ఎవరిని తిట్టమంటే వాళ్ళను తిట్టడం విజయసాయిరెడ్డి పని. రాజకీయంగా కాదు.. వ్యక్తిగతంగా కూడా.. నా బిడ్డల విషయంలో అబద్ధాలు చెప్పిన వ్యక్తి సాయి రెడ్డి. ఈ అబద్ధాలు జగన్ చెప్తే విజయసాయి రెడ్డి చెప్పారు" అని ఆమె పేర్కొన్నారు.

"జగన్‌ను విజయసాయిరెడ్డి వదిలేశారు అంటే ఎందుకు? సన్నిహితులు ఒక్కొక్కరుగా ఎందుకు వెళుతున్నారు? ప్రాణం పెట్టిన వాళ్లు ఎందుకు జగన్‌ను వీడుతున్నారు? జగన్ నాయకుడుగా విశ్వసనీయత కోల్పోయారు. నాయకుడుగా ప్రజలను, నమ్ముకున్న వాళ్లను మోసం చేశారు. నా అనుకున్న వాళ్లను కాపాడుకోలేక పోతున్నాడు" అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విరుచుకుపడ్డారు. విజయసాయిరెడ్డి వైసీపీని వీడటం చిన్న విషయం కాదని షర్మిల అన్నారు. వీసా రెడ్డి వంటి నాయకులే జగన్ ను వదిలేస్తున్నారంటే... పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని చెప్పారు. నాయకుడిగా జగన్ ఓడిపోయారని అన్నారు. విశ్వసనీయతను కోల్పోయిన నాయకుడు జగన్ అని అన్నారు. ఇక వైఎస్ జగన్ ను బీజేపీకి దత్త పుత్రుడిగా షర్మిల అభివరి?ంచారు. జగన్ తనను తాను కాపాడుకోవడానికి విజయసాయిరెడ్డిని బీజేపీకి పంపాడు అని చెప్పుకొచ్చారు. ఇన్నాళ్లు విజయసాయిరెడ్డిని పక్కన పెట్టుకొని బీజేపీకి అనుకూలంగా ఉన్నాడు. జగన్ విశ్వసనీయత కోల్పోయాడు కాబట్టే విజయసాయి రెడ్డి వెళ్లిపోయాడు అని షర్మిల ఆరోపించారు. "విజయసాయిరెడ్డి బయటకు వచ్చాడు.. నిజాలు చెప్పాలి. మీరు చెప్పినవన్నీ అబద్ధాలు అని మీకు తెలుసు. వివేకా హత్య విషయంలో నిజం చెప్పినందుకు సంతోషం. మిగిలిన విషయాలు కూడా బయట పెట్టండి" అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కోరారు.



**ఢిల్లీ ఎన్నికలు..**

**మూడో మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా**

ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ, ఆప్, కాంగ్రెస్ పార్టీలు శక్తివంచన లేకుండా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. ఢిల్లీ ఓటర్లను ఆకట్టుకునేలా అన్ని పార్టీలు ఆకర్షణీయమైన హామీలను గుప్పిస్తున్నాయి. ఈసారి ఎలాగైనా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. ఇప్పటికే బీజేపీ రెండు మేనిఫెస్టోలను విడుదల చేసింది. తాజాగా మూడో మేనిఫెస్టోను కేంద్ర హెూం మంత్రి అమిత్ షా విడుదల చేశారు. సంకల్ప్ పత్ర-3 పేరుతో మూడో మేనిఫెస్టోను అమిత్ షా విడుదల చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు ఆగిపోవని చెప్పారు. అన్ని హామీలను బీజేపీ నెరవేరుస్తుందని తెలిపారు. అమిత్ షా విడుదల చేసిన మేనిఫెస్టోలో 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ విజన్, కీలక వాగ్దానాలను పొందుపరిచారు. మేనిఫెస్టో అంటే విశ్వతనీయత అని, తాము ఇచ్చినవి ఫేక్ వాగ్దానాలు కావని అమిత్ షా అన్నారు. 1.08 లక్షల మంది ప్రజలు, 62 వేల గ్రూపుల సలహాలు, సూచనలు తీసుకుని ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా మేనిఫెస్టోను రూపొందించామని తెలిపారు. ఢిల్లీ ప్రజలను ఆప్ మభ్యపెట్టే ప్రయత్నంచేస్తోందని అమిత్ షా విమర్శించారు. జల్ బోర్డ్ స్కామ్, డీటీసీ స్కామ్, సీసీటీవీ స్కామ్, మెడికల్ టెస్ట్ స్కామ్, ఎక్సైజ్ స్కామ్ వంటి కుంభకోణాల్లో ఆప్ చిక్కుకుందని అన్నారు. ఢిల్లీకి ఉజ్వల భవిష్యత్తును ఇచ్చే బీజేపీని ఎన్నుకోవాలని ఓటర్లను కోరారు.

## సుమన్ టీవీ నంద్యాల కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



## యునాని వైద్యశాల ఉన్నా.... లేనట్లే?

ఈ ప్రాంత ప్రజలు యునాని వైద్యానికి అలవాటు పడటంతో ఈ వైద్యానికి ఆదరణ కూడా పెరిగింది. అప్పట్లో ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇదొక్కటే ప్రభుత్వ వైద్యశాలగా ఉండేది ప్రతి రోజు ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందేవారు. మోకాళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు, సోరియాసిస్, కీళ్ల నొప్పులు ,షుగరు తదితర వ్యాధులకు మందులు ఉండేవి ఇప్పుడు వైద్యశాలకు రోగులు వెళితే ఒక్క మందు కూడా వైద్యశాలలో లేవంటున్న అటెండర్. ఆస్పత్రిలో ఇన్చార్జి పాలన ఉండడంతో యునాని వైద్య సేవలు నిలిచిపోయాయి. దీంతో వైద్య సేవలు అందక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితమైన యునాని వైద్య సేవలు నిలిచిపోవడంతో ఆవేదన చెందుతున్నారు.

**డాక్టర్ దివ్య వివరణ**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఓ గదిలో యునాని వైద్యశాలను నిర్వహిస్తున్నారు. డాక్టర్ మాత్రం ప్రస్తుతానికి రెగ్యులర్ డాక్టర్ ఇక్కడ లేరు. ఆ గదిలోనే మందులు కూడా మందులు ఉంచుకుంటున్నారు. ప్రస్తుతానికి ఒక అటెండర్ మాత్రమే ఇక్కడ పనిచేస్తున్నారు.

## గన్నవరం ఎయిర్ పోర్ట్ లో మంత్రి నారా లోకేష్ కి ఎంపి కేశినేని చిన్ని స్వాగతం

.దావోస్ పర్యటన ముగించుకొని విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ శనివారం తెల్లవారుజామున 1:35 గంటలకు గన్నవరం విమానాశ్రయంకు చేరుకున్నారు. దావోస్ పర్యటనలో పారిశ్రామిక వేత్తలను ఆకర్షించటంలో కీలక ప్రాత పోషించిన నారా లోకేష్ కి ఎంపి కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు రాష్ట్రంలోని యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే సంకల్పంతో మంత్రి నారా లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేత ృత్వంలో దావోస్ వెళ్లిన మంత్రి నారా లోకేష్ తన పర్యటన దిగ్విజయంగా పూర్తి చేసుకుని వచ్చారు. ఈ పర్యటనలో మంత్రి నారా లోకేష్ ప్రపంచంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలకు, పలు సంస్థల సీఈవోలకు ఏపీలో అనుకూలతలను వివరించి రాష్ట్రానికి ఆహ్వానించారని ఎంపి కేశినేని శివనాథ్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

## బాలకృష్ణకు పద్మభూషణ్ రావడం పట్ల చంద్రబాబు, లోకేశ్ స్పందన

### లెజెండరీ ఎన్టీఆర్ వారసత్వాన్ని కొనసాగిస్తున్నారని చంద్రబాబు ప్రశంస

### ఎంతోమంది జీవితాలకు సూర్తినిచ్చిన నిజమైన ఐకానిక్ అంటూ కితాబు

### తమ కుటుంబానికి గర్వకారణమన్న నారా లోకేశ్

సినీ నటుడు, హిందూపుర్ ఎమ్మెల్యే నందమూరి బాలక ృష?కు పద్మభూషణ్ రావడం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. బాలక ృష?కు అభినందనలు తెలిపారు. లెజెండరీ ఎన్టీఆర్ వారసత్వాన్ని బాలక ృష? కొనసాగిస్తున్నారని, సినిమా, రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారని చంద్రబాబు ప్రశంసించారు. బసవతాకరం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎంతోమందిని కాపాడుతూ ప్రజాసేవ చేస్తున్నారని కొనియాడారు. ఎంతోమంది జీవితాలకు సూర్తినిచ్చిన నిజమైన ఐకానిక్ నాయకుడికి తగిన గౌరవం దక్కిందన్నారు.

**గర్వకారణం: లోకేశ్** మామయ్య బాలక ృష?కు పద్మభూషణ్ రావడం తమ కుటుంబానికి గర్వకారణమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. మీ సుదీర ప్రయాణంలో బ్లాక్ బస్టర్ హిట్ల నుంచి మిలియన్ల మందికి సూర్తినిచ్చే వరకు సినిమా, రాజకీయం, ఆరోగ్య రంగంలో మీరు చేసిన సేవకు ఈ అవార్డు నిదర్శనమన్నారు. మీ విజయాలకు గుర్తింపు లభించినందుకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

## పల్లె వెలుగు క్యాలెండర్ ను ఆవిష్కరించిన కార్యనిర్వహణాధికారి యం.రామాంజనేయులు



బేతంచెర్ల . జనవరి 25 .పల్లె వెలుగు బేతంచెర్ల ఆర్.యస్.రంగాపురం మద్దులేటి నరసింహ స్వామి దేవస్థానము ఉపకమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి యం.రామాంజనేయులు పల్లె వెలుగు క్యాలెండర్ ను శనివారం కార్యాలయంలో ఆవిష్కరించారు, ఈ సందరరేగా ఉపకమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి యం.రామాంజనేయులు మాట్లాడుతూ పల్లె వెలుగు తెలుగు పత్రిక అధికారులకు ప్రజలకు వారధిగా ఉండాలని, జర్నలిజం విలువలను కాపాడుతూ పత్రిక ముందుకు సాగాలని, పత్రిక ప్రజల ఆదరాభిమానులు సంపాదించాలని, ప్రజలకు అవసరమయ్యే వార్తలు ప్రచురించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పల్లె వెలుగు ఎడిటర్ మహేష్ యాదవ్, నంద్యాల బ్యూరో శివ నాయుడు , సుబ్బారాయుడు , రామ్ మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తులసిరెడ్డి,పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ సుజాతమ్మ





### -హర్షం వ్యక్తం చేసిన రైతన్నలు

**నంద్యాల ప్రతినిధి. జనవరి 25 .పల్లె వెలుగు ):** నంద్యాల జిల్లా డోన్ నియోజక వర్గ కేంద్రంలోని మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి ప్రారంభించారు. శనివారం జరిగిన కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ... నంద్యాల జిల్లాలో డోన్ ప్రాంతంలో రైతులు ఎక్కువగా కందులు సాగుచేస్తున్న విషయాన్ని గుర్తించి, మొదటి సారి డోన్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర?యించామని ఆయన చెప్పారు. దీంతో స్తానిక ఎంఎల్ఏ, ఎంపీ తో రైతులతో చర్చించిన తరువాత కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ద ృష్టికి తీసుకువెళ్ళి ఆయన ఆదేశాల మేరకు కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్నట్టు తాతిరెడ్డి తులసిరెడ్డి చెప్పారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో కంటే అధిక ధరకు మార్క్ ఫెడ్ ద్వారా కందులు కొనుగోలు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. క్వింటా కందులను రూ. 7,500/ లకు కొనుగోలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో రైతులు తాము సాగుచేసిన కంది పంటను క్వింటా కేవలం రూ. 4 వేలకు మాత్రమే అమ్ముకుంటున్నారని, దీంతో రైతన్నలకు గిట్టుబాటు బాటు ధర లభించడం లేదన్నారు. తాను ఒక రైతు బిడ్డగా రైతులు కష్టాలు, కన్నీళ్ళు, నష్టాలు ఏమిటో స్వయంగా చూశానని తాతిరెడ్డి తులసిరెడ్డి చెప్పారు. దీంతో రైతులకు న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కంది పంట సాగుచేస్తున్న రైతన్నలకు సంత ృప్తిగా గిట్టుబాటు బాటు ధర నిర?యించి అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. రైతుల సంక్షేమం, శ్రేయస్సు రాష్ట్ర ప్రభుత్వ అధినేత, ముఖ్యమంత్రి ఉద్దేశం అని ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి స్పష్టం చేశారు. త్వరలో జొన్న, మిల్లెట్స్, ఇతర పంటల దిగుబడులను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. డోన్ పరిసర ప్రాంతాల కంది సాగుచేసే రైతన్నలు మార్క్ ద్వారా అందిస్తున్న సేవలను కొనుగోలు చేయాలని తాతిరెడ్డి తులసి రెడ్డి రైతులను కోరారు. నంద్యాల జిల్లాలో తమ ప్రాంతంలో మొదటి సారి గా కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి నేతలకు రైతులు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ తో పాటు ఎండి, స్థానిక నేతలు పాల్గొన్నారు.







## లంకానగరానికి వెళ్ళుతున్న ఆంజనేయుడు.




**మంత్రాలయం జనవరి25 పల్లె వెలుగు** హనుమంతుడు ఎంత సమయం లో సముద్ర లంఘనం చేశాడు? నూరు యోజనాలు అంటే 800 మైళ్ళు 1యోజనం 8 మైళ్లకు సమానం. హనుమంతుడు గంటకు 761 మైళ్ళ వేగంతో ప్రయాణించాడు. 800-76T39 మైళ్ళు ఇంకా ప్రయాణించాడనికి 13నిముషాల-8 సెకనులు పట్టింది.అంటే మొత్తం 800 మైళ్ళ సముద్రాన్ని హనుమ ఒక గంట 13 నిముషాల 8 సెకండ్ల వ్యవధిలో లంఘించాడం జరిగిందని చరిత్ర చెబుతోంది.

## కర్నాటకలో ప్రవహిస్తున్న తుంగభద్ర ఉత్తర తీరంలో అంజనాద్రి పర్వతం.







**మంత్రాలయం జనవరి25 పల్లె వెలుగు** ఇటీవలి కాలంలో కొందరు అంజనాద్రి తిరుమల తిరుపతి పర్వతాల్లో ఉందన్న అభిప్రాయాలను వెళ్ళడించిన విషయం తెలిసిందే. అయితే వాస్తవానికి అంజనాద్రి కర్నాటక రాష్ట్రంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నదీతీరంలో ఉండటం గమనార్హం. ఆర్డీఎస్ ఆనకట్ట సమీపంలో తుంగభద్ర నదికి ఉత్తరదిక్కులో ఉన్న పర్వతశ్రేణుల్లో అంజనాద్రి పర్వతం ఉంది. ఈ పర్వతంపై అంజనాదేవి తనయుడు ఆంజనేయస్వామి ఆలయం అలరారుతోంది. పర్వతపాద సానువుల్లోనుంచి కొండపైకి మెట్లదారి ఏర్పాటు చేయటం వల్ల భక్తులు సులభంగా కొండపైకి చేరుకొని అంజనీ పుత్రుడికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం గమనార్హం. ఈ ప్రాంతంలో తుంగభద్రనదిలోని బండరాళ్ళపై చెక్కబడిన ఆంజనేయస్వామి చూపరులకు కనువిందు చేయటం గమనార్హం. ఈ కారణంగా ఈ ప్రాంతాన్ని త్రేతాయుగంలోని వానర రాజ్యం కిస్కింధగా అభివరి?ంచడం గమనార్హం.

## పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి నిర్ధారణ



**జూపాడుబంగ్లా జనవరి 25 పల్లె వెలుగు..** మండలం పరిధిలోని మండ్లేము గ్రామంలో పంటల అంచనా దిగుబడి లెక్కింపు పై పంటకొంత ప్రయోగాలను సీపీఓ కార్యాలయం నంద్యాల జిల్లా నుండి ఉప-గణాంక అధికారి కే.రామాంజనేయులు పర్యవేక్షణ లో మండ్లెం రెవెన్యూ గ్రామంలో పప్పు శనిగ పంట పై సాధారణ పంటకోత ప్రయోగాలు నిర్వహించనైనది.మండ్లేము గ్రామంలో సర్వేనెంబర్ 684/2 లో రైతు మాలిక్ భాష వేసిన పప్పు శనగ పంట దిగుబడి లెక్కింపును 5%శ%5 మీటర్ల ప్లాటులో పంట కోత ప్రయోగం నిర్వహించారు. 5.110 కేజీలు దిగుబడి వచ్చిందని కె రామాంజనేయులు తెలిపారు. ఈ పంట కోత ప్రయోగాలలొ మండల సహాయ గణాంక అధికారి ఏ.హనుమంతు, పంటల బీమా ఏజెంట్ అజ్మతుల్లా, ఎంపీఈఓ లు అఖిల్, స్రవంతి, గ్రామ రెవిన్యూ సహాయకులు జగదీష్, వెంకటేష్, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



# యువ ఓటర్లు తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు కావాలి







### ఓటర్లు అందరూ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

**కర్నూలు పల్లె వెలుగు..**ఓటర్లు తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు కావాలని, అదే విధంగా ఓటర్లు అందరూ ఓటు హక్కును తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు.

శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహిస్తున్న జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, జిల్లా అధికారులు, వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా 1950వ సంవత్సరంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. 2011వ సంవత్సరంలో మొదటి సారిగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జనవరి 25న నిర్వహించుకోవాలని క్యాబినేట్ లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఎవరి క్రింద బానిసత్వం ఉండకుండా మన దేశాన్ని మనమే పరిపాలించుకోవాలనే ఉద్దేశ్యంతో రాజ్యాంగాన్ని రూపొందించుకోవడం జరిగిందన్నారు. ఈ రాజ్యాంగం రూపొందించడానికి ఎన్నో సంప్రదింపులు, సమావేశాలు నిర్వహించి తయారు చేసుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే వన్ బిలియన్ ఓటర్లు నమోదు అయ్యే అవకాశం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 65 శాతం ఉందని, అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 80 శాతం ఓటింగ్ శాతం ఉందన్నారు. ఓటర్లుగా మన బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. స్పెషల్ సమ్మర్ రివిజన్ లో భాగంగా జనవరి 5వ తేదీన పబ్లిష్ చేశామని, దానికి ముందు డ్రాఫ్ట్ ఎలక్ట్రోల్ రోల్, ఫైనల్ ఎలక్ట్రోల్ రోల్ తయారు చేసుకోవడం జరిగిందని, ఈ స్పెషల్ క్యాంపెయిన్ ల ద్వారా యువ ఓటర్ల నమోదు చేయడం జరిగిందన్నారు. అందుకు బిఎల్ఓలు ఏర్పాటు చేసి, సదరు కార్యక్రమంపై ప్రచారం కల్పించడం జరిగిందన్నారు. యువ ఓటర్ల క్రింద తప్పనిసరిగా నమోదు చేయాలనే సదుద్దేశ్యంతో ప్రాస్పెక్టివ్ ఓటర్లుగా (భావి తరాల) 17 సం.లు దాటిన వెంటనే నమోదు చేసుకుంటే%అ% 18సం.లు పూర్తి కాగానే ఓటర్ల జాబితాలో నమోదు అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అందుకు ఫామ్-6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు అయ్యే అవకాశం ఉంటుందని, ఎవరైనా చనిపోతే వారిని ఫారం-7 తొలగించడం కోసం స్పెషల్ సమ్మరీ రివిజన్ చేసి ఎలెక్ట్రోల్ రోల్ పురిఫికేషన్ చేసుకోవడం జరుగుతుందని, అదే విధంగా ఫారం-8 ద్వారా ఓటు హక్కును ఒక ప్రాంతం నుండి ఇంకొక ప్రాంతానికి షిఫ్ట్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.

అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూ ఓటు అనేది చాలా పెద్ద ఆయుధం అని అన్నారు. అందుకు 18 సం.లు దాటిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు కావాలన్నారు. అదే విధంగా ఓటు హక్కు వినియోగంలో ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ జాతీయ ఓటర్ల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అంతకుముందు ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ గారి వీడియో సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు జాతీయ ఓటర్ల దినోత్సవంపై వారి అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం వక్త ృత్వ పోటీలు, వ్యాస రచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులు అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అదే విధంగా సీనియర్ సిటిజన్స్, విభిన్న ప్రతిభావంతుల ఓటర్లను శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, ఉపాధి కల్పన అధికారి దీప్తి, ఎన్నిక విభాగ సూపరింటెండెంట్ మురళీ, జి.పుల్లయ్య, కె.వి. సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, సిఎస్సి కాలేజీ ఆఫ్ ఫార్మసీ, ఎస్టీబీసీ, ఉస్మానియా డిగ్రీ కళాశాల, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పే యుజీసీ ముసాయిదా నిబంధనలు తక్షణమే రద్దు చేయాలి.

## వైస్ ఛాన్సెలర్స్ నియామకం గవర్నర్లకు అప్పచెప్పే ప్రభుత్వం నిర?యాన్ని ఉపసంహరించుకోవాలి. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ.

**కర్నూలు పల్లె వెలుగు** ..ఫెడరల్ హక్కులను కాలరాసే, ప్రభుత్వ యూనివర్శిటీలను మూసివేసే కుట్రలకు %ఖ+జ% తెరలేపిందని,వైస్ ఛాన్సలర్ లను గవర్నర్లకు కట్టబెట్టే నిర?యాని వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు సోమన్న అధ్యక్షతన ఏర్పాటు చేశారు.

ఈ సందరరేగా అయన మాట్లాడుతూ భారత దేశ ఉన్నత విద్యారంగంలో ప్రమాదకరమైనదిగా ఈ ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. విద్యను మరింత కేంద్రీకరణ, కార్పోటీ కరణ, కాషాయకరణ చేసే దిశగా బీజేపీ పునుకుంటుందని అన్నారు. నూతన జాతీయ విద్య విధానం 2020 లో భాగంగా తీసుకొని వస్తున్నా ఈ ప్రతిపాదనలను ఫెదరిజం ప్రాథమీక సూత్రాలను ఉల్లంఘిస్తూ రాజ్యంగం మూల సూత్రాలను బలహీన పరిచే విధంగా ఈ



ప్రతిపాదనలు ఉన్నాయి అన్నారు. అదే కాకుండా విద్యలో రాష్ట్రల హక్కులను దెబ్బతీసి వారి స్వయంప్రతిపత్తిని అణిచివేస్తున్నాయన్నారు విద్యను బలవంతంగా కేంద్రికరించి భారత రాజ్యాంగలో ఉమ్మడి జాబితాల్లో ఉన్న విద్య %ఖ+జ% నిబంధనల ద్వారా కేంద్రం రాష్ట్రాల హక్కులను లాక్కుంటుందన్నారు. ఇ విద్య విధానాలను వ్యతిరేకిస్తున్న రాష్ట్ర లలో ఇది బలవంతంగా అమలు చేసే కుట్రకు %దీజీ% తెరలేపింది అన్నారు.బిజెపి ప్రభుత్వం నిబంధనలతో ఇండియన్ నాలెడ్జి సిస్టమ్స్( ఐకేఎస్ ) ప్రమోట్ చేయలని పేరుతో రాష్ట్రల జాబితా లో విద్య ఉండడం అవసరం అనే దానికి ఉందాహరణ తమిళనాడు కేరళ రాష్ట్ర ల విద్య పై చేస్తున్న క ృషి నిదర్శనం అన్నారు.రాష్ట్ర ల పై గవర్నర్తో విద్య వ్యవస్థ పై ఎంత దాడి జరుగుతుందో చూస్తున్నాం రాష్ట్రలు తమ ప్రత్యేక సామజిక రాజకీయ సాంస్క ృతిక ఆర్థిక అంశాలను అనుగుణంగా విద్య విధానాలను రూపొందిచుకోవడం ప్రాముఖ్యతను రాష్ట్రలను నొక్కి చెప్తున్నాయని,యూజీసీ ముసాయిదా పేరుతో తీసుకుంటున్న చర్యలు, పరిపాలన పరమైన సమస్య కాదని ఇది భారత రాజ్యాంగ నిర్మాణం పై దాడి అని ఆయన వ్యాఖ్యానించారు. భారతదేశంలో విశ్వవిద్యాలయాల సైదాంతిక నియంత్రణ కార్పొరేట్ శక్తులు లాభదయాక సాధనగా హిందుత్వ ప్రచార సాధనలాగా మారకుండా ఉద్యమించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఉన్నత విద్యను పడుకునేందుకు విద్య వేతలు విద్యార్థులు యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలు వ్యతిరేకంగా ఉద్యమించడానికి విద్యార్థులు సమయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్ భాష, జిల్లా సహాయ కార్యదర్శులు శరత్ కుమార్, రంగస్వామి, థామస్,ఉపాధ్యక్షులు వీరేష్,దస్తగిరి, నగర అధ్యక్షులు అభి పాల్గొన్నారు.

## ఎంఈఒ గా బాధ్యతలు చేపట్టిన వీర రాఘవయ్య



**రుద్రవరం ప్రతినిధి జనవరి 25 పల్లె వెలుగు** .

మండల నూతన విద్యాశాఖధికారి గా బాధ్యతలు %ఖా%. వీర రాఘవయ్య శనివారం నాడు బాధ్యతలు చేపట్టారు. రుద్రవరం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు మరియు వారి ఉపాధ్యాయ బ ృందం %వీవశీ% గారిని మర్యాదపూర్వకంగా కలిసిన అభినందనలు తెలిపారు. అలాగే మండలం లోని పలువురు ఉపాధ్యాయులు వీరిని కలిసి అభినందించారు.

## వజ్రాయుధం లాంటిది ఓటు హక్కు దానిని సద్వినియోగం చేసుకోవడం మన హక్కు

### ఎంపీడీవో సావిత్రి

**దొర్నిపాడు జనవరి 25 పల్లె వెలుగు** . ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరునికి ఓటు వజ్రాయుధం లాంటిదని దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకున్నప్పుడే విలువ ఉంటుందని దొర్నిపాడుఎంపీడీవో సావిత్రి అన్నారు ,శనివారం మండల కేంద్రమైన దొర్నిపాడు ఎంపీడీవో కార్యాలయం నందు రెవెన్యూ సిబ్బంది ,మండల కార్యాలయ సిబ్బంది జాతీయ ఓటర్ దినోత్సవం సందరరేగా ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ వారిచేత ఎంపీడీవోప్రతిజ్ఞ చేయించారు ,ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు బలమైన పునాది వంటిదని, ఓటు హక్కును పొందడం, వినియోగించుకోవడం ప్రతి పౌరుని



బాధ్యత అని పేర్కొన్నారు. ఐదేళ్లకు ఓసారి పాలకులను ప్రజలే స్వయంగా ఓటు వేసి ఎన్నుకునే మన దేశం, ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కుతో నచ్చిన వారికి అధికారం కట్టబెట్టే అధికారం రాజ్యాంగం కల్పించిందని, ఓటు అనేది వజ్రాయుధం లాంటిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మాధవ, రెండు కార్యాలయాల సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు

## నిరుపేదలకుఇళ్ల స్థలాల మంజూరు చేయాలి. సిపిఐ



**జూపాడుబంగ్లాజనవరి 25 పల్లె వెలుగు** మండలంలోని ఇల్లు లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు మేరకు తక్షణమే గ ృహాలు మంజూరు కాక మునుపే పంపిణీ చేసి న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన తప్పదని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు అన్నారు.స్థానిక సిపిఐ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలైన ప్రజలకు ఇళ్ల స్థలాలు కోసం అనేక పోరాటాల నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడంలో విఫలం చెందుతుందన్నారు. 80 బన్నూరు, చాబోలు, సిద్దేశ్వరం, గ్రామ గిరిజన దళితులకు ఇళ్ల స్థలాలు మండల కేంద్రంలో ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మండలంలోనీ అనేకమందికి ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు ఉన్నారని వారిని గుర్తించి స్థలాలు మంజూరు చేయాలన్నారు. లేని పక్షంలో స్థలాలు లేని నిరుపేదలందరినీ ఐకమత్యం చేసి తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎపిజిఎస్ నాయకులు మక్బుల్ భాషా, పుల్లయ్య, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన...



**రుద్రవరం ప్రతినిధి జనవరి 25 పల్లె వెలుగు**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము నందు పనిచేస్తున్న సిబ్బంది పైన దాడులు జరగడం అమానుషం అని, ఇటీవల జరిగిన ఆలూరు మండలం అరికెర గ్రామము క్షేత్ర సహాయకుడిని చంపివేయడం వంటి చర్యల కు నిరసనగా, రుద్రవరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము నందు పనిచేస్తున్న సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేశారు. మళ్లీ ఇలాంటి చర్యలు పునరావ ృత్తం కాకుండా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రుద్రవరం మండలం ఉపాధి హామీ పథకం సిబ్బంది కోరుతున్నారు.

## 15 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు.

### కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 391 మంది అభ్యర్దులు ఎంపిక.

**కర్నూలు పల్లె వెలుగు** ....పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %ూూూ% రెండవ బెటాలియన్ లో 15 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.ఈ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 629 మంది అభ్యర్ధులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.1600 మీటర్ల పరుగు పరీక్షలో 444 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.100 మీటర్ల పరుగు పరీక్షలో 246 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాంగ్ జంప్ లో 380 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 15 వ రోజు 391 మంది అభ్యర్దులు అర్హత సాధించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ తో పాటు హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు ఉన్నారు.






## మొబైల్ఆధార్ కేంద్రాలును సద్వినియోగం చేసుకోండి.. ఎంపీడీవో డి. గోపికృష్ణ



**జూపాడుబంగ్లా జనవరి25 పల్లె వెలుగు** ప్రజల సౌలభ్యం కోసం గ్రామంలో గ్రామ సచివాలయంలోని మొబైల్ ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందరరేగా ఎంపీడీవో డి. గోపిక ృష? మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ఆధార్ కార్డ్ అప్ డేటాను వేగవంతం చేయాలని మెరుగ్గా సేవలు అందించేందుకు ఏర్పాటుచేసిన మొబైల్ ఆధార్ కేంద్రాల సేవలు గ్రామాల్లోని ప్రజలు స్వదివినియోగం చేసుకోవాలని తెలిపారు.సచివాలయ పరిధిలోని విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు నిర?యించిన తేదీల్లో ఆధార్ కేంద్రంలో పుట్టిన తేదీ,చిరునామా,ఫోన్ నెంబర్, అప్డేట్లను చేసుకొనుటకు సరైన ఒరిజినల్ పత్రాలను తీసుకొని రావాలన్నారు. ఆధార్ కేంద్రాలు పారుమంచాల ,27, తంగడంచ 28, మండ్లేము 29, తర్తూరు30, ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో డి. గోపిక ృష? తెలిపారు .

## సచివాలయాన్ని సందర్శించిన ఎంపిడిఒ సి శివ మల్లేశ్వరప్ప.





**సిరివెళ్ల పల్లె వెలుగు శిరివెళ్ల (కోటపాడు) :-** మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల గ్రామ వార్డు సచివాలయాన్ని ఎంపిడిఒ సి శివ మల్లేశ్వరప్ప శనివారం సందర్శించారు. పలు రికార్డులను, రిజిస్టర్ లను పరిశీలించారు. గ్రామంలోని నీటి వనరులను అడిగి తెలుసుకోని వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగిన జాగ్రత్త వహించాలని సకాలంలో విధులకు హాజరై ప్రభుత్వం ఆదేశించిన సర్వేలను ఎటువంటి మిస్టేక్ లు లేకుండా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పథకాలను అందజేసేల సర్వే ఉండాలని తెలియజేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ధివస్ కార్యక్రమంలో బాగంగా నివాస ప్రాంత పరిసరాల ఎక్కవ కాలం నీటి నిలువలు లేకుండా డెంగ్యూ మలేరియా దోమలు ప్రబలకుండా ఉత్పత్తి కాకుండా గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేయాలని ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప ఆదేశించారు.0 నుండి 6 సంవత్సరాల లోపు చిన్నారులకు ఆధార్ దిగేలా ప్రోత్సహించాలని సచివాలయ సిబ్బందికి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మనోహర్, సచివాలయ సిబ్బంది సురేష్, సచివాలయ మహిళా కానిస్టేబుల్ ఆదిలక్ష్మి, జితేంద్ర , ఉదయ్, సర్వేరు శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు

**కర్నూలు పల్లె వెలుగు** నగరంలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ద ృష్టి సాధించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన చిదంబరావు వీధి, క ృషా?నగర్, కొత్తపేట, ఎన్ఆర్ పేట, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజారోగ్యం ద ృష్టిలో ఉంచుకొని, మెరుగైన పారిశుద్ధ్యం అందించేందుకు ఏర్పడే ఆటంకాలను అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. మురుగు కాలువల్లో మురుగునీటి పారుదల సక్రమంగా ప్రవహించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పలు ప్రాంతాల్లో నూతన మురుగు కాలువలను, అదేవిధంగా మరమ్మత్తులు అవసరమైన ప్రదేశాలను కమిషనర్ పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఈఈ శ్రీనివాస్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారుడు లోకేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఏలూరు లో ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు..





## 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి.. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

**ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి 25: పల్లె వెలుగు** ఏలూరు,జనవరి 25:ఓటు ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన అవసరం ఉందని, 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి శనివారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో "జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని" పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి, జిల్లా అధికారులు,విద్యార్థులు, కలెక్టరేట్ సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలని, ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. ప్రజాస్వామ్య దేశం లో ఓటు హక్కు ఎంతో విలువైనదని,ఓటు హక్కు కు ఉన్న విలువ ను ఓటర్లు తెలుసుకొని వారి అమూల్య మైన ఓటు హక్కు ను వినియోగించుకోవాలని తెలిపారు. ఓటుహక్కుపై అవగాహన కల్పించాలని, ఓటు హక్కు ద్వారా సమర్థ వంతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. 2011 సం. లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ సంవత్సరం 15 వజాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 16,37,555 ఓటర్లుగా నమోదయి వున్నరన్నారు. వీరిలో 7,99,283 మంది పురుషులు,8,38,146 మంది మహిళలు,126 మంది థర్డ్ జండర్ ఉన్నారన్నారు. అదేవిధంగా 2024 తుది ఓటర్ల జాబితా నాటినుంచి 2025 తుది ఓటర్ల జాబితా సవరణ నాటికి 18-19 వయస్సు గల యువ ఓటర్లు 24,735 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారని, దివ్యాంగుల ఓటర్లు 19,970 మంది, ఎలక్ట్రోల్స్ నమోదు చేయబడిన స్త్రీలు 1049 మంది, 1000 మంది పురుషులు జిల్లాలో కలిగియున్నారన్నారు. ఓటరు నమోదు కార్యక్రమం ప్రతి సంవత్సరం జనవరి 1, ఏప్రిల్, 1, జూలై, 1, అక్టోబరు 1న జరుగుతుందని చెప్పారు. ఓటరు నమోదు కార్యక్రమం బిఎల్ఓల ద్వారా కానీ సంబంధిత తహాశీల్దారు కార్యాలయంలో గానీ, స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు ద్వారా గానీ, డైరెక్ట్ గా %చీజంజూ.ఱఅ% వెబ్ సైట్ లో గానీ ఓటరు హెల్ప్ లైన్ యాప్ ద్వారా గానీ, కలెక్టరేట్ లో ఉన్న 1950 కాల్ సెంటర్ ద్వారా గానీ ఫారం-6ఎ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

కార్యక్రమానికి ముందు విద్యార్థినీలతో ఓటుయొక్క ప్రాముఖ్యతపై సాంస్కృతికి కార్యక్రమం, ప్రసంగం నిర్వహించారు. అనంతరం సీనియర్ సిటిజన్ ఓటరులయిన దేవరపల్లి కుటుంబరావు, బి. దమయంతి, ఇందుకూరు వెంకటలక్ష్మీపతిరాజు లను కలెక్టర్ సన్మానించారు. తదుపరి కొత్తగా ఓటరుగా నమోదైన యువతకు ఓటరు ఐడి కార్డులను, ఓటరు దినోత్సవం సందర్భంగా కళాశాలల్లో, పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, వత్కృత్వ, రంగవల్లుల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, సర్టిఫికెట్లను కలెక్టర్ అందజేశారు.

తొలుత గోదావరి సమావేశ మందిరం వద్ద ఏర్పాటు చేసిన ఓటరు నమోదు, నమూనా మోడరన్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.

కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,ఆర్డీవో అచ్యుత అంబరీష్,జడ్పీ సీఈవో కె.సుబ్బారావు, డిఆర్ డిఎ పిడి ఆర్.విజయరాజు ,సెట్ వెల్ సీఈవో కె.ప్రభాకరరావు,తహసిల్దార్ శేషగిరి,కలెక్టరేట్ ఏవో నాంచార్య,వివిధ శాఖల అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ ను అందుకున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పల్లె వెలుగు ...**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ గారి చేతుల మీదుగా బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అందుకున్నారు..శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఈ అవార్డును అందుకున్నారు.

బాపట్ల కలెక్టర్ గా 2024 లో ఓటర్ల జాబితా తయారీ, సార్వత్రిక ఎన్నికల నిర్వహణ తదితర అంశాల్లో సమర్థవంతంగా పని చేసినందుకు ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ను బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ ను అందచేసింది..





## పొద్దున్న ప్రమాదవశాత్తు మరణించిన పదవ తరగతి విద్యార్థిని మృతదేహానికి నివాళులు అర్పించిన మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గారి సోదరులు రఘునాథ్ రెడ్డి గారు

### విద్యార్థిని మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది టిడిపి ఇంచార్జ్ గారు మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేసిన ఇంచార్జ్ గారి సోదరులు



**మంత్రాలయం పల్లె వెలుగు .:** మంత్రాలయం మండలం సుంకేశ్వరి గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని అనూష పొద్దున్న రెండు ఆటోలు ఢీకొనడం వల్ల విషాద గతంలో మృతి చెందిన సందరరేగా మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారి సోదరులు మాధవరం మాజీ సర్పంచ్ ఎన్.రఘునాథ్ రెడ్డి గారు అనూష భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చుతూ ఇలాంటి అనూహ్య సంఘటన జరగడం తనను కలచివేతకు గురి చేసిందని సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి టిడిపి ఇన్చార్జి గారు మరియు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో సుంకేశ్వరి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అనూష మృతి దేహానికి నివాళులర్పించారు.

## పాములపాడు లో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**- బూత్ కమిటీ చైర్మన్ బోరవెల్లి రేణుక ఆధ్వర్యంలో ..**

ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని కలిగి ఉండటం మనందరికీ గర్వకారణం: మండల బిజెపి అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్-: పాములపాడు జనవరి 25 (నంది పత్రిక)

మండల కేంద్రమైన పాములపాడు లో బిజెపి కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం బూత్ కమిటీ చైర్మన్ బోరవెల్లి రేణుక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు, రాజ్యాంగ బుక్కుకు పూలదండ వేసి రాజ్యాంగం గురించి వివరించడం జరిగింది. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగం వల్లనే మన దేశంలో అందరికీ సమానంగా విద్యాబుద్ధులు నేర్పుతు న్నారు.అన్ని వర్గాల ప్రజలు సమానంగా విద్యనభ్యసిస్తున్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత భారతదేశంలోని ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులు లభించాయి. రాజ్యాంగం మనకు ప్రసాదించిన ప్రాథమిక హక్కుల మాదిరిగానే ఈ దేశ పౌరులుగా మనం కూడా కొన్ని విధులు నిర్వర్తించాలి.దేశం కోసం రాజ్యాంగాన్ని రూపొందించి అమలు చేయడానికి అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ నమస్కరించాల్సిన బాధ్యత మనందరికీ ఉంది. రాజ్యాంగ ఆకాంక్షలను నిలబెట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద దేశం భారతదేశం. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని కలిగి ఉండటం మనందరికీ గర్వకారణం. ప్రజాస్వామ్యం విషయానికి వస్తే ప్రపంచం గుర్తుంచుకునే దేశం మన భారతదేశం. బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీ మోహన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన విషయం మనందరికీ తెలిసిందే. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడిగా పేరు తెచ్చు కున్నారు. దేశానికి ఒక క్రమబద్ధమైన, అర్థవంతమైన రాజ్యాంగాన్ని రూపొందించి అమలు చేయడంలో ఆయన చేసిన అపారమైన కృషి వల్ల ఆయనను భారత రాజ్యాంగ పితామహుడిగా పిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి బూత్ కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, వాసు, రమేష్, దుర్గాప్రసాద్, శ్రీనిక తదితరులు పాల్గొన్నారు.



# ఓటు ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

### నియోజకవర్గ ఆర్వో, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు



**కర్నూలు పల్లె వెలుగు** ఓటు కలిగిన ప్రతి పౌరుడు ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని, కొండారెడ్డి బురుజు పార్కు వద్ద నియోజకవర్గంలోని బిఎల్వోలు, విఆర్ఓలతో కమిషనర్, ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి ఓటు బలమైన పునాది వంటిదని, ఓటు హక్కును పొందడం, వినియోగించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. ఐదేళ్లకు ఓసారి పాలకులను ప్రజలే స్వయంగా ఓటు వేసి ఎన్నుకునే మన దేశం, ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కుతో నచ్చిన వారికి అధికారం కట్టబెట్టే అధికారం రాజ్యాంగం కల్పించిందని, ఓటు అనేది వజ్రాయుధం లాంటిదన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ డబ్లూ.ధనుంజయ్, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.



# రేపు మాంసపు విక్రయాలు బంద్

### నగరపాలక ప్రజారోగ్య అధికారి స్పష్టం
### నగర వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తాం
### నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు



**కర్నూలు పల్లె వెలుగు** గణతంత్ర దినోత్సవం సందరరేగా ఆదివారం ఎలాంటి జంతువులను వధించరాదని నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కబేళాలు, అన్ని రకాల మాంసపు విక్రయ దుకాణదారులు ఆదివారం దుకాణాలను మూసివేయాలని, హోటళ్ళు, రెస్టారెంట్లలలో ఎట్టిపరిస్థితుల్లోనూ మాంసపు పదార్థాలు విక్రయించకూడదని తెలిపారు. నగర వ్యాప్తంగా తనిఖీలు జరుగుతాయని, ఎవరైనా అమ్మకాలు చేస్తూ పట్టబడినా, నిషేధాజ్ఞలు ఉల్లంఘించి అమ్మకాలు చేసినట్లు తమ దృష్టికి వచ్చిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అటువంటి దుకాణ ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి, భారీ జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా చట్టపరమైన చర్యలు సైతం తీసుకుంటామని, కావున వ్యాపారాలు సహకరించాలని ప్రజారోగ్య అధికారి కోరారు.

## ఉచిత అంబులెన్స్ ప్రారంభించిన : కోట్ల సుజాతమ్మ

**డోన్‌పల్లె వెలుగు జనవరి 25** డోన్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కోట్ల సుజాతమ్మ ఉచిత అంబులెన్స్ శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఉచిత అంబులెన్స్ సేవలను ప్రజలకు మేలు జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఉచిత అంబులెన్స్ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోట్ల సుజాతమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపురం సర్పంచ్ అర్జున్ రెడ్డి, బట్టు, వలసల రామకృష?, కేశవయ్య గౌడ్, మర్రి సరళ దేవి, లక్క సారం లక్ష్మిరెడ్డి, హాస్పటల్ సిబ్బంది, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు సి క్యాంప్ సెంటర్ ఆటో స్టాండ్ లో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు





## డిటిసి, ఎస్ శాంతకుమారి

**కర్నూలు పల్లె వెలుగు** కర్నూలు నగరం సి క్యాంప్ సెంటర్ ఆటో స్టాండ్ లో 36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి, ఆదేశాల మేరకు. ఆర్టీవో భరత్ చావన్ ఆధ్వర్యంలో శనివారం సి క్యాంప్ సెంటర్ ఆటో స్టాండ్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కే రవీంద్ర కుమార్, సుధాకర్ రెడ్డి లు మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా

రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలను తెలియజేశారు.
అనంతరం సి క్యాంప్ సెంటర్ ఆటో స్టాండ్ లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత పై అవగాహన గూర్చి తెలియజేస్తూ ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదనీ తెలిపారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మర్యాదగా నడుచుకో వాలని సూచించారు. ప్రయాణికులు ఆటోలో వస్తువు లు మర్చిపోతే సంబంధించిన పోలీస్ స్టేషన్లో వాటిని ఇచ్చి నిజాయితీని చాటుకోవాలని తెలిపారు. ఆటోలను అధిక వేగం మరియు రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు. ఆటో వాహనాదా రులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి బుక్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, పర్మిట్, ఫిట్నెస్ సర్టిఫికెట్ ను తప్పనిసరిగా ఆటోలో ఉంచుకొని నడపాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు, లైసెన్స్ కలిగి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ముఖ్యంగా వాహనాదారులు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమనీ వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో, మోటార్ వెహికల్ ఇన్స్పెక్ట ర్లు కె రవీంద్ర కుమార్, సుధాకర్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్, హోంగార్డులు ఆటో డ్రైవర్లు ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం



**కర్నూలు పల్లె వెలుగు** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కర్నూలు వారు న్యాయ సేవా సదన్ నందు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కర్నూలు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి /జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. కబర్ధి ప్రారంభించారు. ఈ శిబిరంరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్స్ మరియు

ఆశ్విని హాస్పిటల్ డాక్టర్స్ మరియు మెడికవర్ డాక్టర్స్ న్యాయాదికారులకు మరియు న్యాయ శాఖ సిబ్బందికి కంటి, పంటి, ఛాతి, ఎముకల పరిక్షలు మరియు బి పి, షుగర్, ఈసీజీ మొదలగు వైద్య పరిక్షలు నిర్వహించారు. ఈ సదస్సులో అడిషనల్ జిల్లా జడ్జిలు పాండురంగా రెడ్డి, భూపాల్ రెడ్డి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మెన్ వెంకట హరినాధ్ జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ శాంతి కల గారు ఇతర న్యాయ మూర్తులు, గవర్నమెంట్ డాక్టర్స్ మహమ్మద్ యాసీన్,అజిద్,మెడికవర్ జనరల్ ఫిజి షియన్ డాక్టర్స్ ఇమ్రాన్, పల్మా నాలాజీ డాక్టర్ వినోద ఆచారి, అశ్విని హాస్పిటల్ డాక్టర్స్ ప్రియదర్శిని, మల్లి కార్జున రెడ్డి, శిరీష హాస్పిటల్ ఆర్థో డాక్టర్ రవితేజ రెడ్డి,స్కిన్ స్పెషలిస్ట్ సత్యశ్రీ రెడ్డి,సుశీల నేత్రలయ డాక్టర్ సుధాకర్,యన్. జి. ఓ. గంగాధర్ రెడ్డి, డెంటల్ డాక్టర్ పశుపతి శర్మ, అపోలో మేనేజర్ రమేష్ వారి టెక్ని షియన్స్ పాల్గొన్నారు.



# గ్రామీణ క్రీడాకారుడికి ఆర్థిక సహాయం

## మానవత్వాన్ని చాటుకున్న ఎన్నారై దంపతులు



**పల్లె వెలుగు జనవరి 25** డోన్ మండలం, కోచెర్వు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్, సూర్తి సేవా సమితి ముఖ్య సభ్యులు, గ్రామీణ క్రీడాకారుడు నారాయణ స్వామి గత నెలలో గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయిలో పోల్ వాల్ట్, లాంగ్ జంప్ కేటగిరిలో అండర్ -60 విభాగంలో ఆడి మూడవ స్థానం కైవసం చేసుకుని ఈనెల 31 న కేరళలో జరిగే జాతీయ స్థాయి పోటీలకి ఎంపిక అయ్యాడు. నారాయణ స్వామి కేరళకు వెళ్లేందుకు అవసరమైన ఆర్థిక సహాయం 5000 వేల రూపాయలను సూర్తి శ్రేయోభిలాషులు, గుత్తి రిషి గోవనం నిర్వాహకులు, ఎన్నారై దంపతులు డాక్టర్ మాధవి లత, ఇంజనీర్ వంశీ కుమార్ లు శనివారం నాడు నారాయణ స్వామికి అందించి, ఆరుపదుల వయసులో ఆటో డ్రైవర్ గా ఉంటూ ఆటల్లో పాల్గొంటూ ఎంతోమందికి సూర్తిగా నిలుస్తున్న నారాయణ స్వామిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్తి సభ్యులు సూర్తి మధు, రాము, భాస్కర్, మోహన్ రెడ్డి, గుత్తి సూర్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్దులేటి నరసింహ స్వామి ఆదాయం 2.88 లక్షలు.





**బేతంచెర్ల జనవరి 25 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ప్రముఖ వైష?వ క్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామిని సుదూర ప్రాంతాలనుండి భక్తులు తరలి వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వేకువ జాము నుండే గండ దీపాలు, పుట్టు వెంట్రుకలు, తల నీలాల వంటి మొక్కులు చెల్లించు కున్నారు. తద్వారా శ్రీ స్వామి వారి సేవా టికెట్లు, లడ్డు ప్రసాద విక్రయాలు, రూముల బాడుగలు మొదలగు వాటి ద్వారా ఈ శనివారం 2 లక్షల 88 వేల 115 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఉప కమిషనర్ శ్రీ మద్దు లేటీ స్వామి దేవస్థానం ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు తెలిపారు.

# హత్యారాజకీయాలు మంచిది కాదు

## మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి.




**జనవరి 25(మంత్రాలయం పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి హత్యా రాజకీయాలు మంచిది కాదని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి హితవు పలికారు. ఆదోని మండలంలో అరికేరలో ఫీల్డు అసిస్టెంటు కురువ బండారి ఈరన్న దారుణహత్యపై ఎమ్మెల్యే స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి స్పందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలే టార్గెట్ గా పని చేస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఒక ఫీల్డ్ అసిస్టెంటు ఉద్యోగం కోసం హత్య చేయటం హేయమైన చర్యగా మండిపడ్డారు. మంత్రాలయం నియోజకవర్గంలో %దీత్తుఅష్ట్ర% వరకు రాజకీయ కక్షలు లేవన్నారు. ఈసంఘటనతో నియోజకవర్గంలో ఈర్షలు పెరిగి రావణకాష్టం కాకూడదని , ప్రజలు సామరస్యంగా ఉన్నపుడే ప్రశాంతత చోటు చేసుకొని ప్రజలు సంతోషంగా ఉండే అవకాశాలు ఉంటాయని ఎమ్మెల్యే హితవు పలికారు. రాజకీయాలు కాదు ప్రజల మద్య సామరస్యం ముఖ్యమన్నారు.

# ఓటు ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

## కల్లూరు తాసిల్దార్ ఆంజనేయులు



**కర్నూలు పల్లె వెలుగు .** ఓటు కలిగిన ప్రతి పౌరుడు ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని పాణ్యం నియోజకవర్గ కల్లూరు తాసిల్దార్ ఆంజనేయులు , అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని, పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు తాసిల్దార్ నియోజకవర్గంలోని బిఎల్వోలు, విఆర్ఓలతో , ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు బలమైన పునాది వంటిదని, ఓటు హక్కును పొందడం, వినియోగించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. ఐదేళ్లకు ఓసారి పాలకులను ప్రజలే స్వయంగా ఓటు వేసి ఎన్నుకునే మన దేశం, ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కుతో నచ్చిన వారికి అధికారం కట్టబెట్టే అధికారం రాజ్యాంగం కల్పించిందని, ఓటు అనేది వజ్రాయుధం లాంటిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ , ఆర్ ఐ ప్రసాద్, కల్లూరు మండలం వీఆర్వోలు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.




# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి



**తణుకు చీఫ్ బ్యూరో జనవరి 25. పల్లె వెలుగు** ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు ను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఫిబ్రవరి ఒకటో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తణుకు పర్యటనకు రానున్న సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తణుకు ఎస్ ఎన్ వి ఎం పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని హెలి ప్యాడ్ ప్రాంగణాన్ని, ప్రత్యామ్నాయంగా తేతలి హైవే పక్కన మరో హెలి ప్యాడ్ ప్రాంగణాన్ని, తేతలి పిఎంఎవై – ఎన్టీఆర్ నగర్ లే ఔట్ ను రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.రాజబాబుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యటనకు చేయవలసిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా చేయవలసిన పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆయా శాఖ అధికారులు ఆదేశించారు. ఈ పర్యటనలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ టి.పద్మనాభం, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, ఆర్డీవో ఖతీబ్ కౌశల్ బానో, గృహ నిర్మాణ శాఖ జిల్లా గృహ నిర్మాణ శాఖాధికారి వై.హరిహర నాథ్, డిఇలు పిచ్చయ్య, బి.వి రమణ, ఎం.శ్రీనివాసరావు, తహసిల్దార్ దండు అశోక్ వర్మ, ఎంపీడీవో జయ సాగర్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే రోజు మాంసం దుకాణాలు బంద్....

## సర్కిల్ఇన్స్పెక్టర్ వంశీధర్



**సిరివెళ్ల :** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఆదివారం సిరివెళ్ల సర్కిల్ పరిధిలోని అన్ని మాంసాహార విక్రయాలు నిషేధించినట్లు సిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ వంశీధర్ తెలిపారు. చికెన్ మటన్ చేపలు దుకాణాల నిర్వహకులు షాపులు మూసివేయాలని తెలియజేశారు. అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పశు రైతులను ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటాం

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం (ఆచంట) చీఫ్ బ్యూరో జనవరి 25, పల్లె వెలుగు** జిల్లాలోని పశు రైతులకు ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తామని, పశువులను పెద్ద మొత్తంలో అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు శనివారం ఆచంటలో ఏర్పాటుచేసిన ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరమును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తొలుత గోమాతకు శాస్త్రోకత్తంగా పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం పశువుల పరీక్షల నిర్ధారణలో వినియోగించే లేబరేటరీ పరికరాలను పరిశీలించారు. అందాల దూడల ఎంపికలో పాల్గొని, పుంగనూరు జాతి మినియేచర్ ఆవు దూడను స్వయంగా ఎత్తుకుని ముద్దు చేశారు. సూడి ఆవుకు చేసిన సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. అధిక పాల దిగుబడుని ఇచ్చే బర్రెలను, ఎంబ్రియో ట్రాన్స్ఫర్ టెక్నాలజీ ద్వారా జిల్లాలోనే మొట్టమొదటిగా జన్మించిన ఆవు దూడను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశు రైతులను ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని, రైతులకు మేలు చేసేందుకే ప్రభుత్వం ఉచితంగా పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పశువులకు తగిన పరీక్షలు నిర్వహించి మందులను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో జనవరి 20 నుండి జనవరి నెలాఖరి వరకు 183 పశు వైద్య క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. పశుగణన సర్వే కార్యక్రమాన్ని డిసెంబర్లో ప్రారంభించడం జరిగిందని ఫిబ్రవరి వరకు కొనసాగుతుందని, ఈ కార్యక్రమానికి రైతులు సహకరించాలని కోరారు. నేను కూడా చిన్న తనం నుండి పాడి పంటల మధ్య పెరిగానని ఆనాటి మధుర జ్ఞాపకాలు ఎంతో ఆనందాన్ని ఇస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పశువుల ఆరోగ్యం మీద ఎంతో శ్రద్ధ అవసరమని, అలాగే దరథారణ కూడా చాలా ముఖ్యమన్నారు. ఆచంట పశు వైద్యులు డాక్టర్ ఫణి కుమార్ సేవలు ఇతరులకు సూర్తిదాయకమని కొనియాడారు. పశువులకు సబ్సిడీపై దాణా మంజూరుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె. మురళీకృష? మాట్లాడుతూ పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, పశువుల అనారోగ్యంకు నివారణ ముఖ్యమన్నారు. పశువుల అనారోగ్య కారణాలతో కోల్పోతే ఆర్థిక నష్టంతో పాటు, మూగ జీవాలు కూడా అనారోగ్యంతో బాధను అనుభవిస్తాయన్నారు. పాల దిగుబడి తగ్గిపోయిన వెంటనే కాలుష్యం టానిక్ ను పెట్టడం కాదని, పచ్చి గడ్డిలో కొన్ని హానిచేసే పరాన్న జీవులు కూడా ఉంటాయని, వాటి నివారణకు పెద్ద పశువులకు ప్రతి ఆరు నెలలకు 90 ఎం.ఎల్ చొప్పున నులిపురుగుల మందును ఇప్పించాలన్నారు. అలాగే నట్టల నివారణకు, గాలికుంటి వ్యాధులను సరైన సమయంలో గుర్తించి మందులను అందజేయాల్సి ఉంటుందన్నారు. పెయ్యి దూడలు మాత్రమే జన్మించేందుకు ప్రస్తుతం 500 రూపాయలు ఖర్చు చేస్తున్నారని, రానున్న ఏప్రిల్ నుండి ప్రభుత్వం సబ్సిడీపై రూ. 150/- లకు అందజేయ నున్నట్లు తెలిపారు. పిండ మార్పిడి ద్వారా దూడలను పుట్టించడం జరుగు తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఆచంట పశు వైద్యులు డాక్టర్ ఫణి కుమార్, డాక్టర్ తరంగణి దంపతుల సేవలను మెచ్చి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శాలువకప్పి సన్మానించారు. పశుగణాభివృద్ధి సంస్థ అందజేసిన బహుమతులను దూడల అందాల పోటీల్లో గెలుపొందిన దూడ యజమానులకు దాణ గిన్నె, గోమార్ల ముందు, మినరల్స్ కిట్ లను అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క దూడ యజమానికి లీటర్ న్నర పాల క్యాన్ లను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట సరోజిని, జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్, ఎంపీటీసీ పృథ్వి కుమార్, ఎంపీపీ డి.సూర్యకుమారి, వైస్ ఎంపీపీ లు వై నాగరాజు, టి శ్రీను, నీటి సంఘం కమిటీ చైర్మన్ ప్రసాద్, అన్నదాత గోశాల నిర్వాహకులు చిలుకూరు సత్యవతి, ఆదర్శ రైతు చిలుకూరు వెంకటేశ్వరరావు, తహసిల్దార్ గొట్టిముక్కల కనకరాజు, ఎంపీడీవో ఎన్ బాబ్జి, పశు వైద్య శాఖ డిడిలు సుధాకర్, జవ్వార్ హుస్సేన్, ఏడి జయకర్ జాన్సన్, డాక్టర్ ఫణికుమార్, డాక్టర్, డాక్టర్ తరంగిణి, స్థానిక నాయకులు జవ్వాది బాలాజీ, ముచ్చర్ల నాగ వెంకట సుబ్బారావు, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.







# యువకుడి ఆచూకీ కోసం కొనసాగుతున్న గాలింపు,



**సూసైడ్ లెటర్ రాసి ఇంటి నుంచి వెళ్లిపోయిన నిరంజన్ వలి,**

**ఉమ్మడి జిల్లాల పరిధిలో జల్లెడ పడుతున్న పోలీసులు,**

**సీసీ కెమెరాలు డ్రోన్ లతో గాలింపు,**

**ఆత్మకూరు జనవరి 25 పల్లె వెలుగు** ఆన్ లైన్ బెట్టింగులో అధిక నగదును పోగొట్టుకున్నాను, మీకు చెప్పలేక ఆత్మహత్య చేసుకునేందుకు వెళుతున్నానని నిరంజన్ వలి రాసిన సూసైడ్ లెటర్ తో పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు, వివరాల్లోకి వెళితే ఆత్మకూర్ పట్టణం కొత్తపేటకు చెందిన నిరంజన్ వలి అనే యువకుడు బజాజ్ ఫైనాన్స్ లో ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు, అయితే ఆన్ లైన్ బెట్టింగుకు బానిసైన యువకుడు రూ. 13, లక్షలు పోగొట్టుకున్నానని మీకు ముఖం చూపించలేక ఆత్మహత్య చేసుకుంటున్నాను, నా చావుకు ఎవరు కారణం కాదంటూ సూసైడ్ లెటర్ రాసి ఇంటి నుంచి వెళ్లిపోయాడు, తన బైకును రఘునాథ్ సెంటర్లో హోటల్ వద్ద పెట్టి 24,వ తేదీ సాయంత్రం వెళ్ళిపోయాడు, సూసైడ్ లెటర్ చూసిన తండ్రి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో తండ్రి ఫిర్యాదు మేరకు పోలీస్ కేసు నమోదు చేసుకుని గాలింపు చర్యలు చేపట్టారు, యువకుడి ఆ చూసి కోసం ఐదు ప్రత్యేక బృందాలుగా ఏర్పడిన గాలింపు చేస్తున్నారు, కర్నూలు పరిధిలో ఒక బృందం,నంద్యాల పరిధిలో రెండవ బృందం, వెంకటాపురం, బైర్లూటి అటవీ ప్రాంతంలో మూడవ బృందం, పాములపాడు కేసుకినాల్ వెంట నాలుగో బృందం, డ్రోన్ కెమెరాలతో సిద్ధాపురం చెరువు, అడవి ప్రాంతం వెలుగోడు రిజర్వాయర్ స్మృతి వనం , అడవి ప్రాంతంలో ఐదవ బృందం, గాలింపు చేపట్టారు, శనివారం సాయంత్రం వరకు కూడా ఇవ్వకుడి ఆచూకీ లభించకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేశారు, ఏది ఏమైనా యువకుడి సూసైడ్ లేక కలకలం రేపుతుంది,








# గ్రామపంచాయతీ వర్కులు ఆకస్మిక తనిఖీ

## జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహన అధికారి జి నాసర రెడ్డి



**కర్నూలు పల్లె వెలుగు ..** కర్నూలు మండలం పంచలింగాల గ్రామపంచాయతీ నందు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహన అధికారి జి నాసర రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పంచలింగాల గ్రామపంచాయతీ నందు గల సి. పి. డబ్ల్యూ స్కీం ను మరియు తుంగభద్ర నదిలోని ఇన్ ఫిల్టర్ వెల్స్ ను తనిఖీ చేసి గ్రామ సచివాలయం నందు సచివాలయం సిబ్బందితో పలు సర్వేల గురించి తనిఖీ చేసి వారి సూచనలను సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమం నందు జిల్లా ప్రజా పరిషత్ పరిపాలన అధికారి జితేంద్ర , మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ జి రఘునాథ్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గ్రామీణ నీటిపారుదల, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె ఈ రంగస్వామి గౌడ్ మరియు ఇన్చార్జ్ పంచాయతీ కార్యదర్శి బి గోపాల్ పాల్గొనడం జరిగినది.



# దేవాలయం తో సమానంపాఠ శాల.

## పరిసరాల. శుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యత -పూర్వ విద్యార్థులు



**దొర్నిపాడుజనవరి 25 పల్లె వెలుగు** పాఠశాల అంటే దేవాలయం తో సమానం అని అలాంటి పాఠశాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు అన్నారు నంద్యాల జిల్లా దొర్నిపాడు మండల పరిధి లోని చాకరాజు వేముల గ్రామం లో గల మండల పరిషత్ ప్రాథమిక మెయిన్ పాఠశాల పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాల ప్రాంగణం పరిసరాలలో పిచ్చి మొక్కల తో నిండి పాములు తిరుగు తు చాలా అద్వాన్న పరిస్థితి లో ఉండింది. ఆ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు, కొనయ్య గారి శ్రీను, జి హుస్సేన్ వలి, యమ్ అబ్దుల్ కలామ్, పి. జాకిర్ హుస్సేన్, బి మోహన్ రాజు, జె మనోహర్, పి తిరుపత య్య, ఎండూరి మధు ఆర్మీ,యమ్ అశోక్, సి. నరసింహుడు ఆలోకొండ కిట్టు, ఫోటో స్టూడియో. సుభాన్, వెంకట సిసింద్రీ వి ఆర్ ఏ బరిగేల నరసింహుడు లు పిచ్చి మొక్కలను తొలగించి పాఠ శాల పరిశుభ్రం చేశారు. పాఠశాల పరిశుభ్రత అందరి భాధ్యత అన్నారు.ఈ పిచ్చి మొక్కలు తొలగిండా నికే. ట్రాక్టర్ లు పంపి సహకరించిన లింగుట్ల నాయుడు, నాసద్ది గారి చాంద్ భాష కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ఓటు మన బాధ్యత.





**బేతంచెర్ల జనవరి 25 పల్లె వెలుగు** ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు అని, దానిని భారంగా కాకుండా బాధ్యతగా భావించినప్పుడే మహనీయులు కలలు కన్నా సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి రెడ్డి అన్నారు. నేడు గోర్లగుట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అందరి చేత ఓటర్ల ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1950లో ఎన్నికల సంఘం స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ, 2011 నుండి జనవరి 25న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని, ఓటర్లలో అవగాహన పెంచడం, ఓటు హక్కు విలువను గుర్తించడం, కొత్తగా నమోదు చేసిన ఓటర్లను ప్రోత్సహించడం, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రేరేపించడం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ కుమార స్వామి, ఫర్హత్ జహాన్, నసీం, మారుతీ దేవి, వరలక్ష్మి,విఆర్వో రవి శేఖర్,బిఎల్వో సంధ్య, వెలేూరే అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ శ్రావణి, నాగేష్ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పౌరుడు ఓటరు నమోదు చేసుకోవాలి

### ఓటు అనేది మన అందరి ఆయుధం

### ఓటు హక్కును ప్రతి పౌరుడు కలిగి ఉండాలి

**పల్లె వెలుగు జనవరి 25** డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన నేడు భారత ఎన్నికల సంఘం ఆవిరభావించిన సందరరేగా జాతీయ ఓటర్ల దినోత్సవం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రతి 18 సంవత్సరాలు నిండిన వ్యక్తి ఓటరుగా నమోదు చేసుకోవాలని, మీ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరూ నమోదు చేసుకొమ్మని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అతి పెద్ద ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటుహక్కు అత్యంత కీలకమైనదని, నిజాయితీగా ఓటుహక్కు వినియోగం జరిగినప్పుడు మనకు ప్రభుత్వం సుపరిపాలన అందిస్తారని తెలిపారు. 75 సంవత్సరాలుగా భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని పరిపాలన జరుగుతుందన్నారు. ఈ సందరరేగా ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అందులో భాగంగా ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తామని, విశ్వాసాన్ని కలిగి ఉంటామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకటరమణ, వెంకట లక్ష్మీ, బాబు, రాధ, శ్రీనివాసులు, అల్లిపీరా, రఘునాథ్,ఎస్తేరమ్మ, లక్ష్మీ కాంత రెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధు సూధన్ రెడ్డి, విజయ కుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, ఆదినారాయణ, సురేష్, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భారతి, లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, ముని రాజు, ప్రసాద్ రావు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి నాయకులు శవ రాజకీయాలు చేయడం తగదు.



**వెలుగోడు జనవరి 25 పల్లె వెలుగు** మహబూబ్ నగర్ నియోజకవర్గం పొదిలి మండలం సల్లారు గ్రామంలో టిడిపి నాయకులు తమకు ఓట్లు వేయలేదనే నెపముతో శవ రాజకీయం చేయడం తగదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్ పేర్కొన్నారు. వెలుగోడు పట్టణంలో శనివారం వారు మాట్లాడుతూ హిందూ స్మశాన వాటికలో పూడ్చడానికి యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు శవంతో అంత్యక్రియలకు వెళితే , ఈ స్మశాన వాటిక మా కులానికి సంబంధించింది మీరు అంత్యక్రియలు చేయకూడదంటూ కాపు సామాజిక వర్గం ఆపడం వారి దౌర్జన్యాలకు నిదర్శనమని అన్నారు. మండలానికి చెందిన పోలీస్ అధికారులు కూడా వారికి మద్దతుగా అంత్యక్రియలు చేయనియకుండా ఆపడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. హిందూ స్మశాన వాటిక అంటే అన్ని కులాలకు సంబంధించిన స్మశానం అన్నారు. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచరం కావడంతో కుటుంబ సభ్యులతో ప్రమేయం లేకుండా అర్ధరాత్రి ఒంటిగంటకు బలవంతంగా కుటుంబ సభ్యులతో అంతక్రియలు చేయించడం వారి అరాచకాలకు నిదర్శనం అన్నారు. శవాన్ని అంత్యక్రియలు చేయకుండా అడ్డుకున్న వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని , వారికి మద్దతుగా నిలిచిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ మండల నాయకుడు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## 40 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ






### 240 పనులకు 13 కోట్ల 46 లక్షలు రూపాయలు మంజూరు:ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

### నియోజకవర్గ అభివృద్ధి మా లక్ష్యం: ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 25పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లి గ్రామంలో 40 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ శనివారం ప్రారంభించారు ఈ సందరరేగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ టిడిపి నాయకులు గౌరు రామకృషా?రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా ఓబులంపల్లి యాదవాడ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణాలు ప్రారంభిస్తుంటే ప్రజలు అందరూ చాలా సంతోషంగా ఉన్నారు అన్నారు గత ఐదేళ్లు ఎక్కడా లేని అభివృద్ధి ఇప్పుడు జరుగుతుంటే ప్రజలందరూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఉందని ప్రభుత్వ వచ్చిన తర్వాత మంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామాల్లో అభివృద్ధి పనులు మొదలు పెట్టాలని ఉద్దేశంతో ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో ప్రతి మండలానికి రెండు కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు ఆ రెండు కోట్లు పోవు అని ఉద్దేశంతో కలెక్టర్ నిధులు పెంచాలని లేఖ రాయడం జరిగిందన్నారు నియోజకవర్గంలో మొత్తం 2 40 పనులకు 13 కోట్ల 46 లక్షల రూపాయలు మంజూరు కాగా అందులో 21 పనులు పూర్తి అవ్వడం జరిగిందన్నారు కేవలం 29 పనులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని నోరు శాతం పనులు పూర్తిచేసి బిల్లులు కొంచెం ఆలస్యం అయినా టిడిపి ప్రభుత్వంలో కచ్చితంగా వస్తాయనే ఉద్దేశంతో కాంట్రాక్టర్లు ముందుకు వచ్చి పనులు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు గత ప్రభుత్వానికి టిడిపి ప్రభుత్వానికి తేడా ఏంటి అనేది ప్రజలు చూస్తున్నారని గతంలో వైకాపా ప్రభుత్వం సర్పంచ్ నిధులు కూడా కొట్టేసి చివరికి వీధిలైట్లు కూడా వేసుకోలేని స్థితిలో ఉండేదని మన ప్రభుత్వంలో అలా కాదు వైసీపీ సర్పంచ్ అయిన టిడిపి సర్పంచ్ అయినా నిధులు మాత్రం మేము కచ్చితంగా అందరికీ కేటాయిస్తున్నామని ప్రజలందరికీ అందుబాటులో ఉంటామన్నారు ఓలంపల్లి లక్షలు యాదవాడ గ్రామానికి 17 లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు ఆళ్లగడ్డ నియోజకవర్గం లో అన్ని చోట్ల సీసీ రోడ్లు డ్రైనేజీలు ప్రతి ఒక్కటి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు నియోజక్వర్గంలో ఇల్లు లేని వారికి ఇల్లు స్థలాలు చూపిస్తామని అలాగే నిరుద్యోగ యువతీ యువకులు కచ్చితంగా ఉద్యోగాలు వచ్చేలాగా చూస్తామన్నారు

వైకాపా ఎమ్మెల్యేలు 11 మంది గెలిచిన కూడా అసెంబ్లీకి రాకుండా బయట ఎందుకు తిరుగుతున్నారో మాకు అర్థం కావడం లేదని అసెంబ్లీకి వచ్చి సమస్యలు ఏంటో తెలుసుకుంటే కదా మీరు అలా దాక్కుంటే ఏం తెలుస్తుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ ఖాన్ వీఆర్వో పరమేశ్వర్ రెడ్డి ఏపీవో గణేష్ ఇతర అధికారులు సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు భూమా అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఓటు హక్కును ప్రతి పౌరుడు కలిగి ఉండాలి

### - ఓటు అనేది మన ఆయుధం



**కొత్తపల్లి : జనవరి 25 పల్లె వెలుగు** 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు కలిగి ఉండాలని డిప్యూటీ తహసిల్దార్ పెద్దన్న అన్నారు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు జాతీయ ఓటు హక్కు దినోత్సవన్ని శనివారం నిర్వహించి వీఆర్వోలు అందరూ కలిసి. ప్రతిజ్ఞ చేశారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడి ఆయుధం అన్నారు పరిపాలకులను ఎన్నుకునే హక్కు ఓటర్లకు మాత్రమే వజ్రాయుధం లాగా ఉందన్నారు ఓటును బాధ్యతగా అనుసరించి యువత ఓటు హక్కును ధనానికి అమ్ముడుపోతే ప్రశ్నించే హక్కును కోల్పోతారాని అన్నారు మన రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ఓటు ను ఎవరికి వేయాలన్నది ఓటర్కు మాత్రమే హక్కు ఉంటుందన్నారు కచ్చితంగా ప్రతి ఒక్కరు ఓటు వేయాలని ఓటు హక్కు లేని యువత ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ పెద్దన్న వీఆర్వోలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే భూమా దంపతులను కలిసిన ఫారెస్ట్ రేంజర్



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 25 పల్లె వెలుగు** ఫారెస్ట్ రేంజర్ శ్రీపతి నాయుడు రుద్రవరం రేంజ్ అటవీ శాఖ అధికారులు సిబ్బంది ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ టిడిపి యువ నాయకులు భార్గవ్ రామ్, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వారు ఎమ్మెల్యేను కలిసిన అనంతరం ఫారెస్ట్ రేంజర్ శ్రీపతి నాయుడు పలు విషయాలపై చర్చించారు.

**పద్మభూషణ్ అవార్డు గ్రహీత హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్? కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్న తాటికొండ బుగ్గ రాముడు**



## సీఎం చంద్రబాబు అనుభవం తోనే రాష్ట్రం ముందులేళ్ళుతోంది.

### సైతాన్ వైసీపీ పాలనలో ప్రజలు కష్టాలు పడ్డారు.

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ప్రజల వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 25 పల్లె వెలుగు** ):రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసి, ప్రకృతి సంపదను దోసుకెల్లి ఖాళీ ఖజానాను అప్పగించిన సైతాన్ వైసీపీ జగన్ ను పాలనకు ప్రజలు చరమగీతం పాడారని, ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్లే మళ్ళీ రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందుకెళ్ళుతుందని సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ప్రజల నుంచి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రాలు స్వీకరించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో కొందరు చిల్లర దొంగల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, ప్రజలు తమ సమస్యలు తెలుపుకునేందుకు ప్రజా ప్రతినిధుల వద్దకు వస్తే వారికి సహాయం చేసేందుకు అక్రమాలకు పాల్పడుతున్నారని, ఇది మంచిది కాదన్నారు.ప్రజలు ఎంతో ఆశతో, సీఎం చంద్రబాబు పై నమ్మకంతో అధికారం ఇచ్చారని, వారి ఆశలు వొమ్ముచేయకుండా బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి టీడీపీ ప్రజా ప్రతినిధి, నాయకులు పనిచేయాలని బైరెడ్డి కోరారు.సీఎం చంద్రబాబుతో పాటు సీనియర్ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లాంటి వారందరు, ఎంపీల కృషితో అస్తవ్యస్థమైన రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా తెచ్చి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని, రాష్ట్రం ఆర్థికంగా ముందుకు వెళ్లాలంటే ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరం అన్నారు.



సమస్యల సుడిగుండం నుంచి రాష్ట్ర ప్రజలను సీఎం చంద్రబాబు రక్షిస్తున్నారని, చంద్రబాబుకు అందరం అండగా ఉందాం అని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఎంపీ శబరి, తాను జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ అధికారుల ద్వారా దశలవారీగా ప్రజల వినతులకు పరిష్కారం చూపుతామని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి...

### అగ్రి స్టాక్ ప్రాజెక్టు అమలు ఏవో పవన్ కుమార్...

**వెలుగోడు జనవరి 25 పల్లె వెలుగు:** వెలుగోడు మండలం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పంతో దేశవ్యాప్తంగా చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ ఈనెల 26 నుండి ప్రారంభం కానున్నదని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ సాగు చేసే ప్రతి రైతు 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలని, వాటి కొరకు రైతు సేవా కేంద్రం సిబ్బందికి గ్రామ రెవెన్యూ అధికారులకు లాగిన్లు ఇవ్వడమైనదని తెలిపారు. 26 నుండి రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ ప్రారంభం అవుతుందని ఈ యూనిక్ కోడ్ తో రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి, ప్రభుత్వ సబ్సిడీలు రుణాలు పంటల బీమా వంటి పథకాలను ఈ యునిక్ కోడ్అనుసంధానం చేయనున్నారు కావున రైతులు ఆధార్ మరియు మొబైల్ తో అగ్రి స్టాక్ నందు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని రైతులను ఏవో కోరారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఎరువుల సరఫరా, కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా లోన్ లింకేజ్లు ఇతర సౌకర్యాలకు రైతు విశిష్ట సంఖ్య ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.



# బాలికలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలి: డాక్టర్ రవి కృష్ణ

**-ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవ వక్తృత్వ పోటీలు.**

**-ఉపన్యాస ప్రతిభ చూపిన 150 మంది బాలికలు**

**-విజేతలకు బహుమతుల ప్రదానం**



నంద్యాల ప్రతినిధి. జనవరి 25 .పల్లె వెలుగు :జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకుని ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో రామకృష? డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో బాలికల ఆత్మగౌరవం అంశంపై ఆంగ్ల, తెలుగు భాషలలో నిర్వహించిన పాఠశాల స్థాయి వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నెరవాటి అరుణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష?, నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు ,రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, రామకృష? విద్యా సంస్థల మేనేజర్ ప్రగతి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష? ,డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలని అప్పుడే దేశం, సమాజం పూర్తిస్థాయి లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. బాలికల అంకితభావం,పట్టుదల, క్రమశిక్షణ వివిధ రంగాల్లో అధిక శాతం బాలికలే విజేతలుగా నిలవడానికి దోహదం చేస్తున్నాయన్నారు. బాలికలను చదువులో, క్రీడలలో,సాంస్కృతిక పోటీలలో తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. బాలికలు కూడా వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానానికి చేరుకోవడానికి కృషి చేయాలని కోరారు.

వక్తృత్వ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన నరేష్ బాబు ,నరేంద్ర, శేష ఫణి ,ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ వివిధ పాఠశాలలకు చెందిన 150 మంది బాలికలు అంశంపై పూర్తిస్థాయి అవగాహనతో మంచి భాషను ఉపయోగిస్తూ చక్కటి ఉపన్యాస ప్రతిభను కనపరిచారని, ఈ విధమైన పోటీల్లో పాల్గొనడం ద్వారా వారి ప్రతిభను మరింత మెరుగు పరచుకోవడానికి ఆస్కారం ఏర్పడుతుందని, భావవ్యక్తీకరణ ఇనుమడిస్తుందని తద్వారా వారు ఎంచుకున్న రంగంలో ఎదగడానికి దోహదం చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల మహిళా వైద్యుల విభాగం నాయకులు డాక్టర్ నాగమణి ,డాక్టర్ కల్పన ,డాక్టర్ నర్మద , డాక్టర్ లక్ష్మీబాయి, డాక్టర్ నాగరేఖ,డాక్టర్ సుసుమా, డాక్టర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

**వక్తృత్వ పోటీ విజేతలు** ఆంగ్లంలో శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన కాత్యాయని, హన్సిక రెడ్డి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించగా, శ్రీ శాంతినికేతన్ పాఠశాలకు చెందిన సుహానా తృతీయ స్థానం ,సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాలకు చెందిన ఉజ్వల, గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన రేచల్ స్పెషల్ జూరి బహుమతులు అందుకున్నారు. తెలుగులో శ్రీ లక్ష్మీ ఇంగ్లీష్ మీడియం స్కూలుకు చెందిన మౌనిక ప్రథమ స్థానం, గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి చెందిన విహారికా ద్వితీయ స్థానం ,గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన జగదీశ్వరి తృతీయ స్థానం సాధించగా, శాంతినికేతన్ స్కూల్ కు చెందిన వీక్ష, శ్రీ శారదా విద్యాపీఠం పాఠశాలకు చెందిన ఇందిరా స్పెషల్ జూరీ బహుమతులు అందుకున్నారు.

# ఘనంగా నంద్యాల జిల్లా దివ్యాంగుల క్రీడలు





**-దివ్యాంగుల అభివృద్ధికి సహకరిస్తాం: డాక్టర్ దస్తగిరి రెడ్డి**

**-క్రీడలలో ఉత్సాహంగా పాల్గొన్న దివ్యాంగులు.**

నంద్యాల ప్రతినిధి. జనవరి 25 .పల్లె వెలుగు ✓ ):నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, గురు రాఘవేంద్ర విద్యాసంస్థల సహకారంతో శనివారం స్థానిక శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష? అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రత్యేకంగా క్రీడలు నిర్వహించడం ప్రశంసనీయమని, అందులో తమ పాలుపంచుకోవడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో కూడా దివ్యాంగుల క్రీడలకు, దివ్యాంగ విద్యార్థులు ఉద్యోగ సాధనలో తన సహకారాన్ని కొనసాగిస్తానని ప్రకటించారు.డాక్టర్ రవి కృష? మాట్లాడుతూ 100, 200, 400 మీటర్ల పరుగు పందాలు, లాంగ్ జంప్ ,జావలిన్, షాట్ పుట్ అంశాలలో పోటీలు జరుగుతాయని, శారీరక , మానసిక,కంటి చూపు, మరుగుజ్జు దివ్యాంగులు వివిధ వైకల్య క్యాటగిరిలలో పాల్గొంటారని తెలిపారు. విజేతలుగా నిలిచిన వారిలో ఎంపికైన వారు ఫిబ్రవరి రెండవ తేదీ గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలలో జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు.నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య, కోఆర్డినేటర్ హనీఫ్ ఖాన్ నిర్వహణలో గురు రాజా వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, చిరంజీవి రెడ్డి , సుబ్బారావు,తిరుపతి రెడ్డి, సందీప్, శశి,పోటీలు నిర్వహించారు. ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ రోహిణి, డాక్టర్ శివబాలిరెడ్డి, డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి క్రీడాకారులకు వైద్య సహకారం అందించారు.పోటీల అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో డాక్టర్ దస్తగిరి రెడ్డి పాల్గొనివిజేతలకు పతకాలు అందజేశారు.క్రీడలలో పాల్గొన్న దివ్యాంగులకు గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షావలి రెడ్డి భోజన వసతి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరావు, నంద్యాల పారా స్పోర్ట్స్ ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్, సంయుక్త కార్యదర్శి మధుబాబు,కోశాధికారి ఆలా మధు, వికలాంగుల హక్కుల సంఘం నాయకులు మస్తాన్ వలి, స్పందన అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, సక్ష్యం దివ్యాంగుల సంస్థ నిర్వాహకులు సుబ్బారావు, రాజశేఖర్, దివ్యాంగులు అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

**జిల్లాస్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ చూపిన దివ్యాంగులు:** మరుగుజ్జు దివ్యాంగ విద్యార్థి గౌతమ్ నరసింహుడు జావలిన్ ,షాట్ పుట్ లో, శారీరక దివ్యాంగ క్రీడాకారుడు భరత్ లాంగ్ జంప్, 100 మీటర్స్ పరుగు పందెం ,షాట్ పుట్, జావలిన్ లలో నాలుగు పతకాలు, హనీఫ్ ఖాన్, నబి రసూల్ ,దుర్గారావు ,కిరణ్, కంటి చూపు దివ్యాంగులలో శ్రీకాంత్, విశ్వనాథ్ ,సోమేశ్వర రెడ్డి, మహేష్ ,సురేష్ ప్రతిభ కనబరిచి పతకాలు అందుకున్నారు.








## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం

నంద్యాల ప్రతినిధి. జనవరి 25 . .పల్లె వెలుగు :నెరవాడ స్థానిక శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆద్వర్యంలో 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రమణ్యం తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల సమీపంలోని రసుల్లపేట, మరియు వడ్డుగాండ్ల గ్రామాల్లో ర్యాలీ ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు స్థానికులతో కలిసి 18 సంవత్సరాల వయసు కలిసిన వారందరూ సంభందిత కార్యాలయాలలో తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, తద్వార తమ ఓటు ను సక్రమంగా వినియోగించుకోవాలని తెలియజేశారు. సరైన ప్రజాస్వామ్యాన్ని స్థాపించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కో-ఆర్డినేటర్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.




## సిసి రోడ్ నిర్మాణానికి భూమి పూజ అన్నారపు శేషి రెడ్డి....



వెలుగోడు జనవరి 25 పల్లె వెలుగు వెలుగోడు గ్రామంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వెలుగోడు పట్టణంలోని లక్ష్మీ నగర్ నందు 107 బూతులో సీసీ రోడ్డుకు భూమి పూజ చేస్తున్న , తెదేప నాయకులు , వెలుగోడు మండల అధ్యక్షులు అన్నారపు శేషి రెడ్డి రెడ్డి గారు, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్, మాజీ సర్పంచ్ కలాం, బాల శంకర్ రెడ్డి, రఘు స్వామి రెడ్డి, డీజల్ రమణ, భూపాల్ చౌదరి, సద్దాం, ఇంజనీర్ అసిస్టెంట్ జమ్ములయ్య, తదితరులు పాల్గొన్నారు.......

## నంది పత్రిక "దినదినాభివృద్ధి చెందాలి




మహానంది జనవరి 25 పల్లె వెలుగు నంది పత్రిక దినదినాభివృద్ధి చెందాలని మహానంది తహశీల్దార్ పి.రమాదేవి,ఎస్ ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం వారి కార్యాలయాల్లో "నంది పత్రిక", "పల్లె వెలుగు"దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో నంది పత్రిక విశేష ప్రజాదరణ పొందిందన్నారు.భవిష్యత్తులో మరింత ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయుడు సురేష్ గౌడ్,ఆర్ ఐ వెంకట సుబ్బారావు,కానిస్టేబుల్ నాగ శేషన్న,సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మోటార్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించిన శ్రీశైలం ఇన్స్పెక్టర్




శ్రీశైలం జనవరి 25 పల్లె వెలుగు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శ్రీశైలం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు గారు మోటార్ సైకిల్ పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు తన సిబ్బందితో పాటు హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ పై ర్యాలీ నిర్వహించారు. అంతేకాక రోడ్డు భద్రతా నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని ఓవర్ లోడ్ తో వాహనాలు నడపరాదని, సెలోసే మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని,ప్రజలకు అవగాహన కల్పించారు.

## రిపబ్లిక్ డే రోజు న మాంసం మద్యం దుకాణాలు బంద్

ఏ ఎస్ ఐ రంగయ్య

దొర్నిపాడు జనవరి 25 పల్లె వెలుగు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మాంస విక్రాలు అదేవిధంగా మద్యపాన దుకాణాలను బందు చేయాలని దొర్నిపాడు ఏఎస్ఐ రంగయ్య అన్నారు, ప్రభుత్వ నిబంధనలనుఅతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలతో పాటు కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు

# ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది






**-18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోండి**

**-ఓటు హక్కును సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోండి**

**-జాయింట్ కలెక్టర్ సి విషు? చరణ్**

**నంద్యాల ప్రతినిధి. జనవరి 25 . పల్లె వెలుగు** ✓ ):ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు హక్కును ప్రతి ఓటరు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి విషు?చరణ్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిఆర్ఓ రామునాయక్, నంద్యాల, ఆత్మకూరు, డోన్ రెవెన్యూ డివిజనల్ అధికారులు విశ్వనాథ్, నాగజ్యోతి, నరసింహులు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని ఓటు హక్కును ప్రతి ఒక్కరు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. 1947 సంవత్సరంలో మన దేశంతో పాటు ఆఫ్రికన్, ఏషియన్ దేశాలకు కూడా స్వాతంత్రం వచ్చినప్పటికీ భారతదేశంలో ఉన్నటువంటి అతి పెద్ద ప్రజాస్వామ్యం ఏ దేశానికి లేదని ఇందుకు దేశ పౌరులను మనందరం గర్వపడాలన్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో భారత ఎన్నికల సంఘం క ృషి ప్రశంసనీయమని జెసి తెలిపారు. 1950లో భారతదేశ జనాభా 30 కోట్లు అయినప్పటికీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కూడా భారత ఎన్నికల సంఘం శాంతియుతంగా, సమర్థవంతంగా ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిందన్నారు. బ్యాలెట్ పత్రాలకు బదులుగా 2003-04 సంవత్సరాలలో ఈవీఎంలను ప్రవేశపెట్టి పట్టిష్టవంతంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ ఎన్నికలను నిర్వహిస్తోందని జెసి తెలిపారు. 75 సంవత్సరాల క్రితం భారత ఎన్నికల సంఘం స్థాపించబడి తనదైన శైలిలో మెరుగులు దిద్దుకుంటూ 99 కోట్ల మంది ఓటర్లు ఉన్నప్పటికీ ప్రశాంతంగా ఎన్నికలు పూర్తి చేసి ప్రజాస్వామ్య ప్రతిష్టతకు దేశ పౌరులుగా గర్వపడాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లు ఓటర్ల జాబితాలో నమోదు కావాలని సూచించారు.అనంతరం యువ ఓటర్లకు, సీనియర్ సిటిజనులకు ఎపిక్ కార్డులు పంపిణీ చేశారు. అంతకుముందు ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కుకు ఉన్న విలువను ఓటర్లు తెలుసుకొని ఓటు హక్కు ను వినియోగించు కోవాలని ప్రజలందరిచేత జాతీయ ఓటర్ల ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లాధికారులు, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్ఓలు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## రుద్రవరం ఎంఈఓ గా వీర రాఘవయ్య





**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 25 పల్లె వెలుగు** రుద్రవరం మండలం నూతన ఎంఈఓ గా వీరరాఘవయ్య శనివారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందుప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్నానని జిల్లా అధికారులు రుద్రవరం ఎంఈఓ గా నియమించారని మండలంలోని విద్యా వ్యవస్థ పటిష్టతకు క ృషి చేస్తానని ఎంఈఓ వీర రాఘవ తెలిపారు.ఈ సందరరేగా మండలంలోని ఉపాధ్యాయులు తదితరులు నూతన ఎంఈఓ ను కలిసి అభినందనలు తెలిపారు. తనను కలిసిన ఉపాధ్యాయులందరికీ క ృతజ్ఞతలు తెలిపారు మండలంలోని ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని తెలిపారు. అనంతరం మండలంలోని కొన్ని పాఠశాలలను ను తనిఖీ చేశారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు




**నంద్యాల ప్రతినిధి. జనవరి 25 . పల్లె వెలుగు** :జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2025 లో భాగంగా జిల్లా రవాణా శాఖ నంద్యాల వారి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాలలో, పాఠశాల వాహన చోదకులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించి వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు రోడ్డు భద్రత నియమాలను పాటించడం వంటి పలు సూచనలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి కుమారి ఐశ్వర్య రెడ్డి, మోటారు వాహన తనిఖీ అధికారి శ్రీకాంత్, నంద్యాల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా, శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సూర్యదేవర సుధాకర్ మరియు పాఠశాల వాహన చోదకులు పాల్గొన్నారు.

## దళారుల చేతిలో మోసపోతున్న ప్రజలు.. ఉచిత ఇసుక పాలసీకి తూట్లు.

**ప్రభుత్వ ధర కేవలం ఇసుక టన్ను రూ.744 లు.**

**బయట మార్కెట్ లో రూ 6 వేల నుంచి రూ,7 వేల వరకు విక్రయాలు**

**దళారులపై అధికారుల పర్యవేక్షణ ఏది.**

**నందికొట్కూరు జనవరి 25 పల్లె వెలుగు** )రాష్ట్రములో సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీకి అనుగుణంగా ఇళ్ళు కట్టుకునే పేద లబ్ధిదారులకు అండగా నిలిచేందుకు ఉచితంగా ఇసుక పథకానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు దళారులు, ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు ఇసుక దోపిడీకి తెరలేపారు. ప్రభుత్వం నిర?యించిన ధరకంటే ఎక్కువగా వసూళ్ళు చేస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. నందికొట్కూరు నియోజక వర్గ కేంద్రంలో పేదలకు ఉచితంగా తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇసుక డంప్ ఏర్పాటు చేసింది. పేదలకు ఉచిత ఇసుక అందుబాటులో వుంచినప్పటికి ఈ పథకానికి కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు ఉచిత ఇసుక పథకానికి తూట్లు పొడుస్తున్నారని వాస్తవంలో నిజం లేక పోలేదు . కర్నూలు జిల్లాలో ఇసుక రీచ్ లు సుంకేసుల, పల్ దొడ్డి, కొత్తకోట, ముడుమాల ఇసుక రీచ్ ల నుండి కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు ఇసుకను తెచ్చుకుంటూ నందికొట్కూరుకు పరిసర ప్రాంతాల్లో రూ.6 వేల నుండి రూ.7 వేల వరకు వసూళ్ళు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.



నందికొట్కూరు ఇసుక డంప్ లో రూ.744 లకు టన్ను ప్రకారం దాదాపు 4 టన్నుల ఒక ట్రాక్టర్ ఇసుక కేవలం రూ.3 వేలు మాత్రమే ఉంటుంది. అయితే కొందరు డ్రైవర్లు తెలివితేటలతో అధిక ధరలకు అమ్ముతున్న ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా పేదలకు అందుతున్న ఇసుకలో లబ్ధిదారులకు సరఫరా చేసే క్రమంలో ఉచిత ఇసుక నిర్దేశించిన అమౌంట్ కన్నా వసూలు చేస్తున్న దళారులపై ప్రత్యేక నిలుగా ఉంచు వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి:ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ







**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 25 పల్లె వెలుగు** పట్టణంలోని సెయింట్ ఆన్స్ స్కూల్లో నిర్వహించిన వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందరరేగా ఎమ్మెల్యే కు స్కూలు యాజమాన్యం ఉపాధ్యాయులు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మాటలను కూడా సమానంగా భావించి ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు అలాగే తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏమి చదవాలి అనుకుంటున్నారో అది చదివించండని ఏ అవసరం ఉన్నా టిడిపి ప్రభుత్వం తరపున శోభ భూమా నాగిరెడ్డి ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు అలాగే స్కూల్ పిల్లలు చేసిన న ృత్యాలు కల్చరల్ యాక్టివిటీ చూసి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆనందపడ్డారు ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ నగీన కౌన్సిలర్ హుస్సేన్ భాష టిడిపి నాయకులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## స్టార్ట్ ఆఫ్ ఆక్టివిటీస్ పై అవగాహన సదస్సు

**నంద్యాల ప్రతినిధి. జనవరి 25 . పల్లె వెలుగు** ):శాంతిరం కళాశాల యందు ఐడియా ఇన్నోవవే షన్ - స్టార్ట్ ఆఫ్ ఆక్టివిటీస్ అనే అంశం పై అవగాహన పెంచేందుకు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ విభాగం కోఆర్డినేటర్ మిస్.వి.నాగమణి,ఒక రోజు ప్రోగ్రాం ని గర్ల్ స్టూడెంట్స్ కి నిర్వహించడం జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ డా . ఎం . వి . సుబ్రహ్మణ్యం ఆమోదం తో ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ తరుపున, ఈ ప్రోగ్రాం ని నిర్వహించటం జరిగింది.ఈ ప్రోగ్రాం కి ఐఐసి సెల్ స్పాక్ డా.జి.సౌమ్య ఇన్నోవేషన్ గురించి అవగాహనా ఇచ్చారు. మిస్.పి.లావణ్య ప్రోగ్రాం కి సహకరించారు.ఈ ప్రోగ్రాంని విజయవంతంగా కోఆర్డినేటర్ మిస్.వి.నాగమణి విజయవంతంగా పూర్తి చేసారు.ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సుబ్రహ్మణ్యం , ఇటువంటి కార్యక్రమాలు జరిపించటం వల్ల విద్యార్థుల మేధస్సు మరింత పెరుగుతుంది అని అయన తెలిపారు.



# ఏపి ఉర్దూ టీచర్స్ మెటీరియల్ ను ఆవిష్కరించిన మంత్రి ఫరూక్



నంద్యాల ప్రతినిధి. జనవరి 25 పల్లె వెలుగు ):ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో స్థానిక నంద్యాల టిడిపి కార్యాలయంలో అసోసియేషన్ తరపున తయారు చేసిన పదవ తరగతి లాంగ్వేజ్ ఉర్దూ మెటీరియల్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఉర్దూ విద్యార్థులకు గుణాత్మక విద్య అందించేందుకు, ఉర్దూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుటకు, ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందియమన్నారు.. పదవ తరగతి ముస్లిం మైనారిటీ ఉర్దూ విద్యార్థులకు లాంగ్వేజ్ ఉర్దూ మెటీరియల్ను తయారు చేసి, ఉర్దు విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఉర్దూ రేంజ్ హస్మద్దీన్, ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షుడు



అంజద్ భాషా సిద్ధిఖి ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ నాయకులు సి. ఫజ్జులూర్ రెహమాన్, ఎన్ ఎండి ఇబ్రహీం, షమీంబాను, మహ్మద్ ఇక్బాల్, ఉర్దూ సిఆర్పి నవాజ్ భాషా తదితరులు పాల్గొన్నారు..

## నంద్యాల జిల్లా కలెక్టర్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ ఎలక్టోరల్ అవార్డు



నంద్యాల ప్రతినిధి. జనవరి 25 . పల్లె వెలుగు :2024వ సంవత్సరంలో గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్గా ఎన్నికల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన ప్రస్తుత నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ రాష్ట్రస్థాయి అవార్డును, ప్రశంశ పత్రాన్ని బహుకరించారు. శనివారం అమరావతిలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో అవార్డును ప్రధానం చేశారు. 2024 సాధారణ ఎన్నికలలో అత్యుత్తమ విధులు నిర్వహించిన గుంటూరు జిల్లా అప్పటి జాయింట్ కలెక్టర్ మరియు మంగళగిరి రిటర్నింగ్ అధికారి ప్రస్తుత జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కి ఉత్తమ అవార్డు లభించింది.

## ఈనెల 27 నుంచి 30 వరకు ఆధార్ మొబైల్ క్యాంప్..



వెలుగోడు జనవరి 25 పల్లె వెలుగు : వెలుగోడు మండలంలో ఈనెల 27 నుంచి 30 వరకు పిల్లల ఆధార్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు వారు మాట్లాడుతూ పుట్టిన పిల్లల నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆధార్ నమోదు చేసే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు 27న వేల్పనూరు 28న అబ్దుల్లాపురం 29న గుంతకంధ్యాల 30వ తారీకు వెలుగోడు గ్రామాలలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## ఉత్తమ సహాయ ఎన్నికల అధికారిగా ఎన్నికైన తాసిల్దార్ జ్యోతి రత్న కుమారి కి ప్రశంసల వెల్లువ

పల్లె వెలుగు ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 25 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవమ సదరరేగా నంద్యాల జిల్లా నుండి ఉత్తమ సహాయ ఎన్నికల అధికారి గా ఎన్నికైన ఆళ్లగడ్డ మండలం తాసిల్దార్ పి.జ్యోతి రత్నకుమారి ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ, కే విజయానంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు ఈ సందరరేగా అవార్డు గ్రహీత ఆళ్లగడ్డ తాసిల్దార్ పి జ్యోతి రత్న కుమారిని సహచర ఉద్యోగస్తులు పలువురు ప్రశంసించారు . తనకు




ఉత్తమ సహాయ ఎన్నికల అధికారిగా ప్రకటించిన ప్రభుత్వానికి తనకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది. తాసిల్దార్ మల్లికార్జున రావు.



రుద్రవరం ప్రతినిధి జనవరి 25 పల్లె వెలుగు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు హక్కును ప్రతి ఓటరు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మల్లికార్జునరావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రం రుద్రవరంలో15వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని ఓటు హక్కును ప్రతి ఒక్కరు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. 1947 సంవత్సరంలో మన దేశంతో పాటు ఆఫ్రికన్, ఏషియన్ దేశాలకు కూడా స్వాతంత్రం వచ్చినప్పటికీ భారతదేశంలో ఉన్నటువంటి అతి పెద్ద ప్రజాస్వామ్యం ఏ దేశానికి లేదని ఇందుకు దేశ పౌరులను మనందరం గర్వపడాలన్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో భారత ఎన్నికల సంఘం కృషి ప్రశంసనీయమని జెసి తెలిపారు. 1950లో భారతదేశ జనాభా 30 కోట్లు అయినప్పటికీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కూడా భారత ఎన్నికల సంఘం శాంతియుతంగా, సమర్థవంతంగా ఎన్నికలన

## బస్సు పాసు ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి

నంద్యాల ప్రతినిధి. జనవరి 25 . పల్లె వెలుగు నంద్యాల మరియు పరిసర ప్రాంతాలలో గల బస్సు పాసు విద్యార్థులకు గమనిక. 2024-25 విద్య సంవత్సరానికి గాను కొన్ని కోర్సుల కాల వ్యవధి



ముగుస్తున్నది కావున ఫిబ్రవరి 1 నుండి నెల వ్యవధి గల బస్సు పాస్ ఇవ్వబడునని డిపో మేనేజర్ గంగాధర్ తెలిపారు. దయచేసి బస్సు పాసు గల విద్యార్థులు ఈ విషయాన్ని గమనించగలరని కోరుచున్నాము. బస్ పాస్ ఆపరేటర్ : 9885845613

## మహాసభల పోస్టర్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో విడుదల




నంద్యాల ప్రతినిధి. జనవరి 25 . పల్లె వెలుగు : ):భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు )రాష్ట్ర 27వ మహాసభలు ఫిబ్రవరి 1 2 3 తేదీలలో నెల్లూరులో జరుగుతున్న సందరరేగా మహాసభల పోస్టర్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందరరేగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల్లో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పైన, ప్రజలపై పడే భారాలపైన, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి పైన,రాష్ట్రానికి రావలసినటువంటి నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా రప్పించేందుకు ప్రభుత్వం పైన ఒత్తిడి, విశాఖ ఉక్కు ప్రైవేటుకరణ చేయరాదని,పోలవరానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని, పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలని,నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని, రైతులు పండించిన పంటలకు మద్దతుధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, రాష్ట్రంలో మహిళల పైన, దళితులపైన, మైనార్టీల పైన జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రైవేటీకరణ పేరుతో రైతాంగ భూములను పెద్ద ఎత్తున ఇవ్వడాన్ని వ్యతిరేకించాలని, తదితర ప్రజా సమస్యల పైన మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుంటుందని వారు అన్నారు. ఈ సందరరేగా ఫిబ్రవరి మూడో తేదీన నెల్లూరులో భారీ బహిరంగ సభ జరుగుతుందని కావున ప్రజలందరూ మహాసభలో జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.నాగరాజు జిల్లా కమిటీ నాయకులు లక్ష్మన్, పుల్ల నరసింహ, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు పార్టీ నాయకులు కేఎండి గౌస్ వెంకట లింగం జిల్లా కమిటీ సభ్యులు బాల వెంకట ఎం ఆర్ నాయక్,భాస్కరు తదితరులు పాల్గొన్నారు.

## ఫణీంద్ర ను మంత్రి ఫరూక్ అభినందించారు

నంద్యాల ప్రతినిధి. జనవరి 25 .. పల్లె వెలుగు : నంద్యాల జిల్లా బనగానపల్లెకు చెందిన ఫణీంద్ర అనే యువకుడు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్రజలకు ఉపయోగపడే విధంగా కొత్తరకమైన బొమ్మలను ఆకృతులను తయారుచేసి ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టేందుకు తన వంతు కృషి చేస్తూ జాతీయ స్థాయిలో వివిధ అవార్డులు సాధించడం జరిగింది. రాష్ట్ర మంత్రి ఫరూక్ ఫణీంద్ర ని అభినందించి భవిష్యత్తులో మరెన్నో ఆవిష్కరణలు తీసుకువచ్చి ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు మరింత అవగాహన తీసుకురావాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ దస్తగిరి , సభ్యులు ఉస్మాన్ , ముహమ్మద్ హుస్సేన్ ,స్కిల్ ఆఫీసర్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలంలో సాంస్కృతిక కార్యక్రమాలు



శ్రీశైలం . జనవరి 25 . పల్లె వెలుగు శీశైలంలో సాంస్కృతిక కార్యక్రమాలు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా శనివారం లీక్షితాశ్రీ నృత్య కళాశాల, నందికొట్కూరు వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద శనివారం సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, శివతాండవం, శంభో శివశంభో, శివాష్టకం, ఓం నమ:శివాయ తదితర గీతాలకు, అష్టకాలకు లిక్షితాశ్రీ, గీతిక, గగనసింధు, భార్గవిరెడ్డి, వేదశ్రీ, కుందనశ్రీ, మోక్షశ్రీ, కావ్యప్రణతి, తీర్ధ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.






## ఈఓను కలిసిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

మహానంది జనవరి 25పల్లె వెలుగు మహానంది దేవస్థానం కార్యాలయంలో ఈఓ ఎన్. శ్రీనివాసరెడ్డిని నంద్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు న్యాయవాది కాశన్న, ధనాల రవికాంత్ బాబు మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. అనంతరం ఈఓను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్ పిఎన్ఎస్. రాయుడు,ఎమ్మార్పీఎస్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



## "పల్లె వెలుగు తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన శాంతిరాం మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ ఎం.డి. మిద్దె రఘురాం.."

నంద్యాల ప్రతినిధి జనవరి 26 పల్లె వెలుగు నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలో శాంతిరాం మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ ఎం.డి. మిద్దె రఘురాం పల్లె వెలుగు తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను శాంతిరాం హాస్పిటల్ కార్యాలయం పల్లె వెలుగు దినపత్రిక, నంది తెలుగు దినపత్రిక ఎడిటర్ మహేష్ బాబు యాదవ్ మరియు ఉభయ నంద్యాల కర్నూల్ జిల్లా బ్యూరో యు శివకుమార్ నాయుడు వారి ఆధ్వర్యంలో పల్లె వెలుగు తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందరరేగా మిద్దె. రఘురాం మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా నిలిచినటువంటి నంది తెలుగు దినపత్రిక, మరియు పల్లె వెలుగు తెలుగు దినపత్రిక ఎడిటర్ మహేష్ బాబు యాదవ్, మరియు ఓయ్ నంద్యాల కర్నూలు జిల్లా బ్యూరో యు. శివకుమార్ నాయుడు ను అభినందించడం జరిగింది.



వెలుగోడు జనవరి 25 పల్లె వెలుగు

వెలుగోడు పట్టణంలో వెలుగోడు శాఖా గ్రంథాలయ అధికారి ఎన్ వి సుమలత మాట్లాడుతూ గ్రంథాలయ పాఠకుడు కంభం కృష?మూర్తి గారు దాదాపుగా 1450/- రూపాయల విలువ గల పుస్తకములు గ్రంథాలయానికి బహుకరించడమైనది వారికి వెలుగోడు గ్రంథాలయం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**నంద్యాల ప్రతినిధి. జనవరి 25 .. పల్లె వెలుగు** ):నంద్యాల రామక ృష? డిగ్రీ కళాశాల నందు శనివారం నాడు జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపల్ కే బేవి సుబ్బయ్య , ముఖ్యఅతిథి సుబోద్ బి వాన్వే (చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, నంద్యాల మెయిన్ బ్రాంచ్) నోడల్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ మరియు కళాశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ దేశం అభివ ృద్ధి చెందడానికి అయినా వినాశనం కావడానికి అయినా ఓటు హక్కు వినియోగించుకోవడం అనేది ఒక ప్రధానమైన కారణం. మనం ఉపయోగించుకునే మన ఓటు హక్కు పై మన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది, దేశ అభివ ృద్ధి ముఖ్యంగా యువత పై ఆధారపడి ఉంటుంది ఆ యువత ఈ ఓటు హక్కును బాగా వినియోగించుకునీ, అందరికీ ఓటు యొక్క ప్రాధాన్యం తెలియజేసి వారికి సరైన అవగాహన కలుగజేస్తే మన దేశం అత్యున్నత స్థానంలో ఉంటుంది. ఓటు హక్కు వినియోగించుకొని వారికి గవర్నమెంట్ నుంచి ఎటువంటి సదుపాయాలు అందవు అనే ఒక చట్టం తీసుకుని వస్తే మన దేశం కచ్చితంగా అభివ ృద్ధి చెందుతుంది ఎందుకంటే అప్పుడు ఆ సదుపాయాల కోసం అయినా అందరూ ఓటు హక్కును వినియోగించుకుంటారు. ఓటు హక్కు పై మీకందరికీ సరైన అవగాహన చాలా అవసరం ఎందుకంటే మీకు అందరికీ ఇప్పటికీ ఓటు హక్కు వచ్చి ఉంటుంది దానిని ఎలా వినియోగించుకోవాలి అనేది ప్రతి ఒక్కరు తెలుసుకొని మన దేశ అభివ ృద్ధికి దోహదపడాలి అని తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ కి బి వి సుబ్బయ్య మాట్లాడుతూ యువతకి ఓటు ప్రాధాన్యం గురించి తెలియజేయడం ఈ ఓటర్ల దినోత్సవం ముఖ్య ఉద్దేశం. 2011 జనవరి 25వ తేదీ నుంచి ఓటు హక్కు దినోత్సవం ని నిర్వహించడం జరుగుతుంది. యువతలో ఓటు హక్కు పై అవగాహన కల్పించడానికి ఈ సమావేశం అలాగే భారత ఎన్నికల కమిషన్ 1950 జనవరి 25న రూపొందించారు ఇప్పటికి 75 సంవత్సరాలని పూర్తి చేసుకుంది. ఓటు అనేది ఒక ఆయుధం వంటిది ఆ ఆయుధంతో ఎవరిని హింసించకుండానే మార్పు తీసుకుని రావచ్చు. ఆ మార్పు అనేది కేవలం యువత అనే మీకు మాత్రమే సాధ్యమవుతుంది మన దేశంలో ఎక్కువగా యువత ఉన్నారు వారందరూ తలుచుకుంటే ఏదైనా సాధించగలరు ఈ ఓటు హక్కు వినియోగించుకోవడం అనేది కూడా మీతోనే సాధ్యమవుతుంది. మీరు ఈ ఓటు హక్కు యొక్క వినియోగం అందరికీ అవగాహన కల్పిస్తే మన దేశం అత్యున్నత స్థానంలో ఉంటుంది. ఆర్టికల్ 326 ప్రకారం ఓటు హక్కు ప్రజలకు కల్పించడం జరిగింది, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి అనేది 1988 నుంచి ప్రారంభించారు. యువతపై దేశ ఔన్నత్యం ఆధారపడి ఉంది అన్న విషయాన్ని మీరు గమనించి మీ ఓటు హక్కు ను సద్వినియోగపరుచుకోవాలి అని తెలిపారు. అయితే ప్రతిసారి కంటే ఈ సంవత్సరం 2024 లో జరిగిన ఎన్నికలలో 70% అందరూ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఇది ఒక మంచి విషయమే ఇలాగే ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కును



వినియోగించుకోవాలి దానికి మీరు అందరికీ అవగాహన కల్పించాలి. ఓటు అనేది చాలా ముఖ్యమైనది ఒక్క ఓటు కూడా ఒక ఆయుధం వంటిది, మీరు వేసే ఒక ఓటు రేపటి దేశాన్ని మార్చేదిగా కావచ్చు కాబట్టి ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగ పరుచుకోవాలి.

కళాశాల ఉపాధ్యాయురాలు రత్నం మాట్లాడుతూ ఓటు హక్కును సరిగ్గా వినియోగించుకోకపోతే దేశమే నాశనం అయ్యే ప్రమాదం ఉంది. అందరికీ ఓటు హక్కు ఉన్న కేవలం 60 శాతం మాత్రమే ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు మిగతా 40 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకోవడం లేదు, వారందరూ వేరువేరు ప్రాంతాల్లో ఉండడం ఎందుకులే మళ్లీ వెళ్లి ఓటు వేయాల్సిన అవసరం ఏముంది అని నిర్లక్ష్యం చేయడం ఇటువంటి వాటి వల్ల చాలామంది సరైన అవగాహన లేక ఓటును వినియోగించుకోవడం లేదు. అటువంటి అందరికీ తెలియజేయాల్సిన అవసరం మీకు ఉంది , ఇప్పుడు మీకందరికీ ఓటు హక్కు వచ్చి ఉంటుంది మీరందరూ చదువుకున్న వారే కాబట్టి వాటి మీద అవగాహన కల్పించుకుని అందరికీ తెలియజేసే అందరూ ఓటు హక్కు వినియోగించుకోవడం ఎలా చేయాలి? దానివల్ల మనదేశ భవిష్యత్తు దేశ అభివ ృద్ధి ఆధారపడి ఉన్నాయి అని తెలిపారు.ఈ కార్యక్రమం విచ్చేసినటువంటి ముఖ్యఅతిథి అయిన సుబోద్ బి వాన్వేని సన్మానించి, జాతీయ గేయం ఆలాపనతో ఈ కార్యక్రమం ముగిసింది.

## ఓటు హక్కు ఓ వజ్రాయుధం

**ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత**

**18 సం. లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి.**

**ఓటు అమ్మలాంటిది... అమ్ముకోరాదు.**

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**జిల్లా కలెక్టరేట్ లోని సభా భవన్ లో ఘనంగా 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు**

**'ఓటు వేయడానికి మించి ఏముంది,నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను" అనే థీమ్ తో ఈ వేడుకలు**

**కడప, చీఫ్ బ్యూరో జనవరి 25 పల్లె వెలుగు** ప్రపంచంలోనే అతిపెద్దప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో

ఓటు హక్కుఓవజ్రాయుధమని తన ఓటు హక్కుతో దేశాన్ని శాసించగల శక్తి ఓటర్లందరికీ ఉందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సభాభవన్ లో 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరవ్వగా ఆయనతో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,ఆర్డీవో జాన్ ఇర్విన్, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...దేశంలో పార్లమెంట్, అసెంబ్లీలకు ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ఎంతో విలువైన ఓటరుకు ఓ ప్రత్యేక స్థానం ఉందన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ప్రజాస్వామ్య విలువలను చాటుకుంటూ ప్రపంచ దేశాలకు మన దేశం గీటు రాయిగా నిలిచిందన్నారు.అనేక మంది వారి స్వాతంత్ర సమరయోధులు తమ జీవితాలను త్యాగం చేసి భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకొని వచ్చారని అన్నారు.మనదేశంలో కేవలం దాదాపు 70శాతం మాత్రమే ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని తెలిపారు.ఒక్క ఓటే కదా అని ప్రతి ఒక్కరు ఓటు వేయడం మానేస్తున్నారని.. ఈ నేపథ్యంలో చారిత్రకంగా చూస్తే చాలా దేశాలను పరిశీలిస్తే ఒక్క ఓటుతోనే వారి భవితవ్యాలు మారాయని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కును నమోదు చేసుకొని బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని సూర్తిదాయకంగా వివరించారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా...భారత పౌరుల మైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని, జాతి, కులం,




వర్గం, భాష తేడా లేకుండా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా నిరభయంగా ఓటు వేస్తామని అధికారులందరూ ప్రతిజ్ఞ చేశారు. జిల్లాలో కొత్తగా ఓటర్లుగా నమోదయిన యువతీయువకులను ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని.... వారు ఓటర్ ఎపిక్ కార్డులను అందజేశారు.అలాగే జిల్లాలోని సీనియర్ ఓటర్లను పూల మాల,శాలువతో సన్మానించారు. ర్యాలీలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పిడి సురేష్ రెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి పాల్గొన్నారు. ఈ ర్యాలీ కోటిరెడ్డి సర్కిల్ వద్ద నుండి సంధ్య సర్కిల్, ఎర్రముక్కపల్లి సర్కిల్, మహావీర్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ కు చేరుకుందిఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, మెప్మా పిడి సురేష్ రెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, స్టెప్ సీఈవో సాయి గ్రేస్, డి ఐ ఓ విజయ్ కుమార్, జిల్లా అధికారులు,జిల్లా ప్రతినిధులు,కలెక్టరేట్ సిబ్బంది,విద్యార్థులు సీనియర్ ఓటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శారదావిద్యానికేతన్ కరస్పాండెంట్ అస్తమయం

### -విద్యాప్రధాత పాండురంగారావు అస్తమయం



**నంద్యాల . జనవరి 25 . పల్లె వెలుగు** ):నంద్యాల పట్టణంలో శారదా విద్యానికేతన్ పాఠశాల నెలకొల్పి వేలాది మందికి ఉత్తమ విద్యనందించిన ఎ. పాండురంగారావు శనివారం స్వర్గస్తులయ్యారు.గత కొంతకాలంగా ఆయన కేన్సర్ తో బాధపడుతున్నారు. ఆయన దశాబ్దకాలం పాటు నంద్యాల శారదా విద్యాపీఠం ప్రధానాచార్యులుగా పనిచేశారు. తదనంతరం 1984లో శారదా విద్యానికేతన్ పాఠశాల నెలకొల్పి రెండున్నర దశాబ్దాల పాటు పాఠశాలను నిర్వహించారు.ఆయన దగ్గర విద్యనభ్యసించిన అనేకమంది విద్యార్థులు వివిధ ఉద్యోగాలలో స్థిరపడ్డారు.పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి సంతాపం ప్రకటించారు.

## జిల్లా ఓబీసీ కన్వీనర్ గా ఈపనగండ్ల శ్రీనివాసులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి 25 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఓ బి సి కన్వీనర్ గా ఈపనగండ్ల శ్రీనివాసులు నియమించినట్లు రాష్ట్ర ఓబిసి ప్రెసిడెంట్ ఆగిరేకుల వరప్రసాద్ యాదవ్ ప్రకటించారు శుక్రవారం గుంటూరులో జరిగినటువంటి రాష్ట్ర సమావేశంలో రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్ నంద్యాల జిల్లా ఓబీసీ కన్వీనర్ గా ఈపనగండ్ల శ్రీనివాసులను నియమించినట్లు ఆయన తెలిపారు ప్రముఖ విద్యావేత్త కరస్పాండెంట్ సామాజికవేత్త ఈపనగండ్ల శ్రీనివాసులు నంద్యాల జిల్లా ఓబీసీ అధ్యక్షులుగా నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు అంకుటిత దీక్షతో మొక్కవోని ధైర్యంతో సేవా ద ృక్పథంతో పనిచేసే ఈ పనగండ్ల శ్రీనివాసులు నియామకం మంచి పరిణామన్నారు.

## తుడా టవర్స్ నిర్మాణ పనులు పరిశీలించిన ఉపాధ్యక్షులు ఎన్ మౌర్య.



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 25 పల్లె వెలుగు** తిరుపతి పట్టణాభివ ృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న తుడ టవర్స్ నిర్మాణ పనులను శనివారం ఉదయం తుడ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో టవర్స్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడ టవర్స్ ప్లాన్ ప్రకారం పనులు చేయాలని అన్నారు. నమూనా గది, ఏర్పాటు చేయనున్న మెటీరియల్ లో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని అన్నారు. ఫిబ్రవరి లోపు మోడల్ ప్లాన్, ఎగ్జిబిషన్ స్టాల్ నిర్మాణ పనులు పూర్తి చేస్తే వేలం నిర్వహించేందుకు వీలుంటుందని అన్నారు. ఆదిశగా అధికారులు అందరూ నిత్యం పనుల పర్యవేక్షణ చేయాలని అన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సెక్రటరీ వెంకట నారాయణ, క ృషా? రెడ్డి, ఈ.ఈ.రవీంద్ర, నిర్మాణ సంస్థ ప్రతినిధి సుశీల్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కుళాయిలను ప్రారంభించిన 4వ ఎంపీటీసీ ఇన్చార్జి జెట్టి నాగరాజు



**చాగలమర్రి. జనవరి 25 .పల్లె వెలుగు** చాగలమర్రి గ్రామంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు నీటి సౌకర్యంగా ఉండేలా కుళాయిలను 4వ ఎంపీటీసీ ఇన్చార్జి జెట్టి నాగరాజు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాస్త్రి , రవీంద్రా రెడ్డి , సురేషప్ప , బసవరాజు , పాఠశాల కమిటీ చైర్మన్ గౌస్ మొహిద్దిన్ , తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలి:నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి మౌర్య

**తిరుపతి, చీఫ్ బ్యూరో జనవరి 25పల్లె వెలుగు :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు కావాలని, 17 సం.లు నిండిన ప్రాస్పెక్టివ్ వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కును ఎన్నికలలో ప్రతి ఓటర్ తప్పక వినియోగించుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య , జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్, విసి సంయుక్తంగా పేర్కొన్నారు. శనివారం ఉదయం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 పురష్కరించుకుని స్థానిక తిరుపతి ఆర్డీఓ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున విద్యార్థినీ విద్యార్థులు, ఉపాద్యాయులు, యువత, సీనియర్ సిటిజన్స్, ప్రజలు తదితరులతో కలిసి ర్యాలీని జెండా ఊపి నగర పాలక సంస్థ కమిషనర్ మరియు జెసి ప్రారంభించగా, ర్యాలీ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని సిల్వర్ జూబ్లీ ఆడిటోరియం వరకు కొనసాగింది. అనంతరం ఆడిటోరియం నందు జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 కార్యక్రమాన్ని ఆహుతులు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఉమా గారితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఓటర్ల ప్రతిజ్ఞ తో ప్రారంభించారు.

డిఆర్ఓ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం భారత ఎన్నికల సంఘం ఏర్పడిన తర్వాత 2011 నుండి జాతీయ ఓటర్ దినం జరుపుకుంటున్నామని



తెలిపారు.18 సం. నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు అయ్యేల, ఓటరుగా నమోదు అయిన వారు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్య పరచడం ఈ కార్యక్రమ నిర్వహణ ఉద్దేశ్యం అని తెలిపారు. అనంతరం చీఫ్ ఎలక్షన్ కమిషన్, న్యూ ఢిల్లీ వారి డాక్యుమెంటరీ వీడియో ను అందరూ తిలకించారు.సీనియర్ సిటిజన్స్ ను శాలువా, పూల మాలలతో సముచితంగా ప్రముఖులు సత్కరించారు. అలాగే ఈఆర్ఓ లకు ,ఏఈఆర్ ఓ లకు మరియు బి యల్ ఓ లకు ప్రశంసా పత్రాలను, 18 సంవత్సరాలు నిండి ఓటర్ గా నమోదైన యువతకు కొందరికి ఓటర్ గుర్తింపు పత్రాలను పంపిణీ చేశారు. అలాగే పాఠశాల, కళాశాలల నుండి వక్త ృత్వ, క్విజ్, వ్యాస రచన, డిబేట్ లలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రం, మోమెంటోలను అందచేశారు.

మున్సిపల్ కార్పొరేషన్ నందు ఉద్యోగి సురేష్ ఓటు హక్కు వినియోగంపై ప్రదర్శించిన వందేమాతరం పాటకు చేసిన డ్యాన్స్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. డాక్టర్ విజయ్ కుమార్ ఎస్వీ యూనివర్సిటీ విశ్రాంత ఉద్యోగి మ్యాజిక్ షో అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పలువురు ఎ ఈ ఆర్ ఓ లు, బియల్ ఓ లు,సూపర్వైజర్లు, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు వయోవ ృద్ధులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com